


# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 28 సెప్టెంబర్ 2025 16 పేజీలు




## స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

# పల్లెల్లో మొదలైన సందడి..

- బీసీలకు జీవో నెం. 9 ద్వారా 42% రిజర్వేషన్
- సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీ కేటాయింపులు ఖరారు
- మహిళలకు 50% రిజర్వేషన్ కొనసాగింపు
- ఎన్నికల సమీకరణపై ప్రభావం చూపనున్న రిజర్వేషన్లు
- గ్రామాల్లో చర్చలకు తెరలేపిన రిజర్వేషన్ జాబితా
- రాజకీయ పార్టీల వ్యూహాలకు కొత్త సవాలు



సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి

ఎన్నో రోజులుగా ప్రజలు, రాజకీయ నేతలు, అభ్యర్థులు ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు తేలాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేస్తూ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను ప్రకటించింది.ఈసారి రిజర్వేషన్ విధానంలో ముఖ్యంగా బీసీలకు 42 శాతం కేటాయింపు కీలకంగా మారింది. 2లో

### బతుకమ్మలతో మురిసిన మూలవాగు

# గంగమ్మ తల్లి ఒడికి గౌరమ్మ

- వేములవాడలో అంబరాన్నంటిన 'బతుకమ్మ' సంబురాలు
- ఆకట్టుకున్న మహిళల ఆటపాటలు, యువతుల కోలాటాలు
- మూలవాగులో బతుకమ్మల సాగనంపు
- అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు
- వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సూర్య, వేములవాడ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన సద్దుల పండుగ వేడుకలు వేములవాడలో శనివారం ఘనంగా జరిగాయి. మహిళలు ఉదయాన్నే రంగురంగుల పూలతో బతుకమ్మలను (మిగతా 2లో)








## స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

# పల్లెల్లో మొదలైన స్థానిక సందడి..

**సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి**




ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల కేటాయింపులో బీసీలకు అధిక ప్రాధాన్యం లభించింది.ఎస్సీ, ఎస్టీ, మహిళా వర్గాలకు కూడా తగిన కేటాయింపులు జరిపారు.మహిళలకు పరిమితి మూడో వంతు రిజర్వేషన్ కొనసాగించారు.ఈ ప్రక్రియతో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల సమీకరణ మారిపోయే అవకాశం ఉంది. పలు గ్రామాల్లో ఇప్పటికే ఎవరికి ఏ స్థానంలో అవకాశం దక్కుతుందనే చర్చలు మొదలయ్యాయి.వర్గాల వారీగా రిజర్వేషన్లు ఖరారవడం వల్ల అన్ని పార్టీల నాయకత్వం కొత్త వ్యూహాలు రచిస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీ చేసే పరిస్థితి ఏర్పడనుంది.రాజకీయ విశ్లేషకులు చెబుతున్నట్లుగా, "ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజరేవ్షన్లు కీలక భూమిక పోషించనున్నాయి. గ్రామీణ స్థాయిలోనే శక్తివంతమైన రాజకీయ సమీకరణలు కనిపించనున్నాయి" అని వ్యాఖ్యానిస్తున్నారు.ఇక రాబోయే రోజుల్లో షెడ్యూల్ విడుదలై ఎన్నికల రంగం మరింత రసవత్తరంగా మారనుంది.వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు.. సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవో, ఎంపీపీ, జడ్పీటీసీల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేశారు. ఇక జడ్పీ చైర్పర్సన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను 2011 నాటి జనాభా ప్రకారం ఖరారు చేయనుండగా.. బీసీ రిజర్వేషన్లను 2024లో నిర్వహించిన కులగణన వివరాల ఆధారంగా ఖరారు చేయనున్నారు. సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీల్లో 50 శాతం స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిలో కేటాయించారు. వంద శాతం ఎస్సీ, ఎస్టీ గ్రామాలున్న చోట ఆ సామాజికవర్గానికే రిజర్వేషన్ కల్పిస్తారు. అందలోనూ మహిళలకు 50 శాతం కేటాయిస్తారు. 2018లో తీసుకొచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్లలో సవరణలు చేయడంతో (వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్పర్సన్ల) రిజర్వేషన్ల విధానంలో మార్పులు జరిగాయి. దాని ప్రకారం రిజర్వేషన్లు రొటేషన్ పద్ధతిలో ఉండాలని చట్టంలో స్పష్టం చేశారు. ఆ మేరకే ఇప్పుడు రిజర్వేషన్లను మార్చనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటాయింపులు పూర్తయిన తర్వాత మిగిలిన స్థానాలను అన్ రిజర్వుడ్ గా ఉంచుతారు.

**కరీంనగర్ జిల్లాలో**

**జడ్పిటిసి స్థానాలకు రిజర్వేషన్లు**

**ఎస్సి స్థానాలు -3**

రామడుగు , సైదాపూర్ (మహిళ),కరీంనగర్ రూరల్

**బీసీ స్థానాలు -6**

చొప్పదండి(మహిళ),శంకరపట్నం(మహిళ),ఇల్లందకుంట, తిమ్మాపూర్ (మహిళ),జమ్మికుంట (మహిళ),వీణవంక

**జనరల్ స్థానాలు -6**

కొత్తపల్లి,గంగాధర,మానకొండూరు.(మహిళ), చిగురుమామిడి.(మహిళ),హుజురాబాద్.(మహిళ) గన్నేరువరం

**ఎంపీపీ రిజర్వేషన్ స్థానాలు**

**ఎస్సి స్థానాలు -3**

సైదాపూర్ (మహిళ),కరీంనగర్ రూరల్,తిమ్మాపూర్

**బీసీ స్థానాలు -6**

రామడుగు .(మహిళ),చొప్పదండి.(మహిళ), శంకరపట్నం(మహిళ), జమ్మికుంట, చిగురుమామిడి ,ఇల్లందకుంట

**జనరల్ స్థానాలు -6**

గంగాధర .(మహిళ), గన్నేరువరం. (మహిళ), మానకొండూరు. (మహిళ), వీణవంక, హుజురాబాద్,కొత్తపల్లి

**పెద్దపల్లి జిల్లాలో**

**జడ్పిటిసి స్థానాలకు రిజర్వేషన్లు**

**ఎస్సి స్థానాలు -3**

జూలపల్లి(మహిళ),ధర్మారం,పాలకుర్తి

**బీసీ స్థానాలు -6**

పెద్దపల్లి(మహిళ),కాల్వ శ్రీరాంపూర్(మహిళ), సుల్తానాబాద్,అంతర్గాం,రామగిరి,మంథని

**జనరల్ స్థానాలు -4**

ఓదెల(మహిళ),ఎలిగేడు,కమాన్ పూర్,ముత్తారం

**ఎంపీపీ స్థానాలకు..**

**ఎస్సి స్థానాలు -3**

జూలపల్లి(మహిళ),ఎలిగేడు,పాలకుర్తి

**బీసీ స్థానాలు -5**

సుల్తానాబాద్(మహిళ),ధర్మారం,అంతర్గాం, రామగిరి,మంథని(మహిళ),

**జనరల్ స్థానాలు -6**

పెద్దపల్లి,కాల్వ శ్రీరాంపూర్(మహిళ),ఓదెల, ముత్తారం(మహిళ),కమాన్ పూర్

# రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా ఎం హరిత

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్గా ఎం.హరిత నియమితులయ్యారు. 2013 ఐఏఎస్ బ్యాచ్ చెందిన చెందిన హరిత ప్రస్తుతం విద్యాశాఖ స్పెషల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న సందీప్ కుమార్ జాను ట్రాన్స్పోర్ట్ భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

## జిల్లా పాలనాధికారిపై భూ నిర్వాసితులు ఎస్పీకి ఫిర్యాదు

**సూర్య సిరిసిల్ల టౌన్**

మిడ్ మానేరు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా తమకు అన్యాయం చేశారని కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి వినతిపత్రం ఇచ్చారు.మిడ్ మానేరు భూ నిర్వాసితుడు చల్లా బాలరాజు శనివారం రోజున జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.ఎన్నో ఏళ్లుగా తాము ఇచ్చిన ఫిర్యాదును పక్కకు పెట్టేసి ఎలాంటి చర్యలు తీసుకొని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా పై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతిపత్రం ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా చాలా వినతి పత్రాలు ఇచ్చామని అయినప్పటికీ జిల్లా కలెక్టర్ నుండి ఎలాంటి స్పందన లేదని కావాలని తమకు పరిహారం రాకుండా అడ్డుకున్నాడని అట్టి కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ పై చర్యలు తీసుకోకుంటే త్వరలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# బతుకమ్మలతో మురిసిన మూలవాగు.. గంగమ్మ తల్లి ఒడికి గౌరమ్మ ..

**సూర్య, వేములవాడ:**

అందంగా పేర్చి, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ బతుకమ్మలంటిని ఒక చోట ఉంచి, చుట్టూరా తిరుగుతూ బతుకమ్మ ఆటపాటలు ఆడారు. యువతుల దాండియా నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఏడొద్దులకే వేములవాడలో బతుకమ్మ ప్రత్యేకత కావడంతో అత్తారింట్లో ఉన్న ఆడపడుచులు సొంత ఊరికి చేరుకొని, కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను చేత పట్టుకొని ఊరేగింపుగా వెళ్లి మూలవాగులో నిమజ్జనం చేసి సాగనంపారు. మూలవాగు వద్ద పట్టణ మహిళలంతా బతుకమ్మలతో ఒక చోట చేరడంతో పూలవనాన్ని తలపిం చింది. దీంతో వేములవాడలో జరిగిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నం టాయి.బతుకమ్మ వేడుకల కోసం మున్సిపల్ అధికారులు రూ. 20 లక్షలతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీ సులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకల్లో కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణంలో శనివారం మూలవాగు వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేంద్ర మంత్రి బండి, ఎస్పీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కి బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలుకగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా బతుకమ్మ వేడుకలను బండి సంజయ్, ఆది శ్రీనివాస్ లు తిలకించి, ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

**- రూ. 20 లక్షలతో బతుకమ్మ ఏర్పాట్లు**

సద్దుల బతుకమ్మ వేడుకలో కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో బతుకమ్మ ఏర్పాట్లు చేశారు. మూల వాగు బతుకమ్మ తెప్ప వద్ద మహిళలు ఆడుకునే విధంగా గ్రౌండ్ ను చదును చేశారు. దారి పొడవునా ఎల్ఈడి లైట్లతో పాటు వారు ఆడుకునే ప్రదేశాల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. ఒక వేళ విద్యుత్ అంతరాయం ఏర్పడితే దానికి అనుగుణంగా జనరేటర్లను సైతం ఏర్పాటు చేసి, మహిళలు ప్రశాంతంగా ఆడుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు.

**- వేడుకల్లో విమలక్క..**

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మను వేడుకలను నిర్వహిస్తారు. తెలంగాణలోని సంస్కృతిని నాగరికతను బతుకమ్మను బ్రతికించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. రైతులు క్షేమంగా ఉండి పంటలు సమృద్ధిగా పండి పాడి పంట చల్లగా ఉండాలని కోరారు. బహుజన బతుకమ్మ అంటే అందరూ ఒకటే అని తెలిపేదే బహుజన బతుకమ్మ అని అన్నారు. వేములవాడలోని పలు వీధుల్లో మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వారితో



ఆడారు.

**- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం కావడంతో తెలంగాణకే తలమానికమైన రాజనక్షేత్రంలో బతుకమ్మ వేడుకలను జిల్లా ఎస్పీ మహేష్ కుమార్, వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రి రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్, పోలీస్ శాఖ వారు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వేడుకలు జరుగుతున్న ప్రాంతంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బం దులు కలగకుండా పోలీస్ శాఖ వారు ప్రత్యేక దృష్టి చాలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ రెడ్డి, పట్టణ సీఐ వీరప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇతర పార్టీ నాయకులు ఉన్నారు.









# గౌరమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - అమ్మవారికి ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి బతుకమ్మ తెప్ప వరకు నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాలోని బతుకమ్మ తెప్ప వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణములో జరిగే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. వేములవాడలో 7 రోజులకు బతుకమ్మ పండుగ జరుకోవడం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత అన్నారు.ఇక్కడికి వచ్చిన కొడళ్లు, ఇక్కడి ఆడ బిడ్డలు తమ పుట్టిన,మెట్టిన ఇంట్లో కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు.ప్రకృతి ఆరాధ్య పండుగ, మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని కొలిచారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ కష్టసుఖాలనూ, ప్రేమ ఆప్యాయతల్నీ బతుకమ్మ పాటలుగా మేళవించడం అందులో భాగం అని అభివర్ణించారు.పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని చాటి చెప్పారు. మున్సిపల్ పక్షాన పట్టణంలో సద్దుల బతుకమ్మ, దసరాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.గతంలో దసరా సందర్భంగా పట్టణంలో 700 లైట్స్ ఏర్పాటు చేస్తే ప్రస్తుతం 900 పై చిలుకు లైట్స్ ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. వేములవాడ పట్టణ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# చందుర్తిలో కానరాని కంటి వైద్య పరీక్షలు

### - సెలవులో కంటి వైద్యులు - కళ్ళు మూసిన కంటి మిషిన్లు
### - 20 సంవత్సరాల క్రితం నిరంతరం అందుబాటులో కంటి డాక్టరు
### - జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం అంటున్న మండల ప్రజలు



**సూర్య చందుర్తి**

అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరియైన వైద్యము అందక మండలంలోని వివిధ రుగ్మతలతో (రోగాలు) వచ్చిన ప్రజలు నిట్టూర్పు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్య సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ కంటి వైద్యులు వారంలో రెండు రోజులు సోమ, గురువారాలలో తమ వైద్య పరీక్షలు అందించుటకు సమయ పాలన లేకుండా వస్తున్నారు, మండలంలోని ప్రజలు కంటి వైద్యమునకు వచ్చిన వారికి ఎలాంటి స్కానింగ్ పరీక్షలు నిర్వహించకుండానే మందు బిల్లలు, చుక్కల మందులు ఇచ్చి పంపిస్తున్నారని, వైద్య పరీక్షల విషయంలో నిర్లక్ష్యం, కంటి వైద్యం కు వచ్చిన రోగులు సారూ పరీక్షలు చేయరా అనే ప్రశ్నించగా ఇదివరకు వాడిన కళ్ళజోళ్ళు తీసుకొని రా పొండ్రి అంటూ పంపిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా హాస్పిటల్‌లో ఎవరిని అడిగిన డాక్టర్ సెలవులో వున్నారు అనే సమాధానం వినిపించడంతో, రోగులు మండల వైద్యాధికారి వద్దకు వెళ్లి కంటి పరీక్షల గురించి అడుగుతే డాక్టర్ సెలవులో ఉన్నారు, మళ్లీ రండి అంటూ సమాధానం ఇస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు, ఆరోగ్య కేంద్రంలో అన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ సరియైన వైద్యం అందక ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకొని అధిక ఖర్చులు భరించవలసి వస్తుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- 20 సంవత్సరాల క్రితం కాంటి డాక్టర్ బేస్**

చందుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించినప్పుడు ఇక్కడ కంటి వైద్యుడు అందుబాటులో ఉండేవాడని, 20 సంవత్సరాల క్రితం కంటి డాక్టర్ ఇదే హాస్పిటల్లో ఉండి వైద్యం అందించేవాడని, 20 సంవత్సరాల క్రితం వచ్చిన డాక్టరు మండల ప్రజలకు సేవలందించాడని మండల ప్రజలు అతని గుర్తు చేయడం గమనార్హం, మళ్లీ ఆడాకరే వచ్చి ఉంటే బాగుండేదని ప్రజలు చెబుతున్నారు.జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది సరిగా విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు,ఇప్పటికైనా ధవాఖానలో సరైన కంటి వైద్యున్ని నియమించి ప్రజలకు సరియైన వైద్యం అందేలా చూడాలని మండల నాయకులు పత్రికముఖంగా జిల్లా అధికారులను కోరుతున్నారు.

### రాజన్న ఆలయంలో
# జమ్మి మొక్క నాటిన ప్రజాప్రతినిధులు



**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగడి సునీత, సుమిత్ర ఆనంద్‌లు పూజలు నిర్వహించి, దేవాలయ ఆవరణలో జమ్మి మొక్క నాటారు. వారు మాట్లాడుతూ మాజీ రాజ్య సభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన ఊరు ఊరికో జమ్మి చెట్టు గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా వేమువాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, తదనంతరం ఆలయ ఆవరణలో శమి మొక్క నాటడం జరిగిందన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం చేపట్టి కోట్లాది మొక్కలు నాటించారని పేర్కొన్నారు. అందులో భాగంగా దసరా పండుగ రోజున ఊరు ఊరికో జమ్మిచెట్టు గుడి గుడికో జమ్మిచెట్టు నాటాలని, మన తరతరాలుగా వస్తున్న జిమ్మి చెట్టు ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేసేలా మంచి కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. అందులో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో గ్రీన్ ఇండియా హరితసేనల ఆధ్వర్యంలో జమ్మి మొక్క నాటడం జరిగిందిన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ టీజిపిఎస్సి సభ్యురాలు సుమిత్రానంద్, మాజీ జిల్లాపరిషత్ చేర్ పర్సన్ తుల ఉమ, మాజీ జిల్లా పరిషత్ చేర్ పర్సన్ అరుణ, మాజీ మున్సిపల్ చేర్ పర్సన్ మాధవి రాజు, కౌన్సిలర్లు మహేష్,విజయ్, మాజీ ఆర్వో సుశీల రెడ్డి,రుద్ర రాధ, నిర్మల, గంటల రేణుక,కీర్తి లత, అరుణ, హరిత సేన ప్రతినిధులు మాధురి, కమల్ గౌడ్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రముఖుల ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్లు తుల ఉమ, న్యాలకొండ అరుణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం అందించారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజి 109వ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్,పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండ నరేష్,మెరుగు శ్రీనివాస్,పట్టణ అధికార ప్రతినిధి మోర రవి,రచ్చ రాహుల్, వంగ దేవేందర్ రెడ్డి,రాయిని ప్రతాప్, దాసరి వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ సర్పంచ్

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ శ్రీ దుర్గా గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాతను శనివారం దర్శించుకున్న మాజీ సర్పంచ్ చిందం రమేష్ కుటుంబ సభ్యులు. శ్రీ లలిత త్రిపుర సుందరి మాత రూపంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.

## వేములవాడ రూరల్ ఎస్ఐగా చల్లా వెంకట్రాజం భాధ్యతలు


**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అధికారిగా చల్లా వెంకట్రాజం శనివారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో రూరల్ ఎస్ఐగా వున్న అంజయ్య స్థానంలో వెంకట్రాజం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండల ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. రౌడీ షీటర్‌లు, సస్పెక్ట్స్, ట్రబుల్ మంగర్లు, గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక ద్రుష్టి పెట్టటం జరుగుతుంది అని అన్నారు. ఎవరైనా చట్ట పరిది దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని,అనవసరంగా కేసులు చేసుకొని ఇబ్బంది పడొద్దని సూచించారు. ప్రజల కోసమే పోలీస్ వుందని గ్రహించి, శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



స్వాతంత్ర సమరయోధుడు తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహనీయుడి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, దార్నం లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 28 సెప్టెంబర్ 2025


### ఇందిరమ్మ ఇండ్లతో
# పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం
**- అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**
**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం అయ్యిందని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ తెలిపారు. జగిత్యాల్ రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లాలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులు మారంపల్లి లక్ష్మీ నర్సు ప్రభాకర్,గుగ్గిళ్ళ మౌనికలకు శుభాకాంక్షలు తెలిపి,ఇంటి ఆడబిడ్డలకు



చీర కట్నంగా అందచేశారు .అంతకుముందు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామ మహిళలు బోనాలతో, బతుకమ్మలతో,డప్పు చప్పుళ్ళతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయడం జరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయటం జరిగిందనీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిన ముఖ్యమంత్రికి జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్లో భాగంగా మండలంలో కండ్లపల్లి గ్రామాన్ని ఎంచుకుని జిల్లాలో మొదటగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం ఆనందదాయకం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో మంజూరు అయిన డబ్బులు లబ్ధిదారుల ఖాతాలలో విడతల వారిగా జమ అవుతున్నాయనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశంలోనే గొప్ప కార్యక్రమం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత,హౌసింగ్ పి డి ప్రసాద్,ఎమ్మార్వో వరంధన్, డి ఈ భాస్కర్, సి ఐ సుధాకర్, కార్యదర్శి మహేష్, మాజీ సర్పంచ్ రజిత శేఖర్, ఉప సర్పంచ్ కత్తి నర్సయ్య, గ్రామ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## శరన్నవరాత్రి దిపోత్సవం
**- అమ్మవారికి కుంకుమ అభిషేకం - లలితా త్రిపుర సుందరి దేవికి గాజుల అలంకరణ**
**- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు - అమ్మవారికి ఓడిపోయిన సమర్పించిన మహిళలు**

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో శనివారం భక్తులకు అమ్మ వారు లలితత్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు, భక్తులు అమ్మవారికి వివిధ రకాల గాజుల అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు, అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్ప గంటి మహేష్ శర్మ నిర్వహించారు. పంచహరతులు, నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు. మండపంలో మహిళలు,భవాని దిక్ష స్వాములు అమ్మవారికీ కుంకుమ



అభిషేకం నిర్వహించారు, అమ్మవారి మండపంలో దిపోత్సవం జరిగింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహదారు రెడ్డవేన అజయ్ కుమార్, కార్యనిర్వాహకుడు చాట్ల నిలయ్, సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజ విక్రంత భవాని దీక్ష స్వాములు, భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
**- యాబై రకాల నైవేద్యాలు నివేదన**


**సూర్య కోరుట్ల రూరల్**




మండలంలోని కల్లూరు ప్రతిష్ట దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చనలు యాబై రకాల నైవేద్యాలను అమ్మ వారికి నైవేద్యం నివేదించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లలితా త్రిపుర సుందరి అవతారంలో భక్తులందరికీ దర్శనమిచ్చిన అమ్మవారు భక్తులు తమ తమ ఇష్టమైన. అరవన్న ప్రసారంలతోపాటు. పూలు పండ్లు పంచామృతంతో అభిషేకములు చేయించినటువంటి అర్చకులు భరద్వాజ శర్మ పూజా కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గా కమిటీ సభ్యులు కోటగిరి రాము కిషను గజం కిషను దంతుల దేవేందర్. గంగా దాసు, గంగాధర్, రాకేష్, విశాల్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారని, గ్రామ మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య చేశారు.

## వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి
**- పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మినహాయించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను అంగవైకల్యం కలిగి ఉన్న ఉపాధ్యాయులను గర్భిణీ మహిళా ఉపాధ్యాయులను చంటి పిల్లలు ఉన్న మహిళా ఉపాధ్యాయులను ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినాయింపు ఇవ్వవలసిందిగా జిల్లా అదనపు కలెక్టర్ని వారు కోరారు.

## రామ్ సేన అమ్మవారి మండపంలో కుంకుమ పూజ

**సూర్య మెట్పల్లి**



పట్టణంలోని టీచర్స్ కాలనీ రామ్ సేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గ దేవి మండపంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి గాజుల అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. మాతలు భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్ సేన, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకోసం కృషి చేయాలి
**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ సంస్థాన ప్రజలకోసం నిజాంను ఎదిరించిన యోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన తెలంగాణ బాపూజీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆయన సేవలను స్మరిస్తూ చిత్రప టానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలను ప్రతిభావంతులైన చేనేత కళాకారులను ప్రోత్సహిం చేదుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆయన ఆశయాల సాధ నకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజా గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, ఏవో హకీమ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పల్లె దావఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (హెల్త్ సబ్ సెంటర్) కార్యక్రమంలో భాగంగా 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పల్లె దావకానాను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం బీర్పూర్ మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 3 లక్షల 58వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, డా. శ్రీనివాస్, డీఈ మిలింద్, ఎంపీడీవో భీమేష్, మహంకాళి రాజన్న, మహిపాల్ రెడ్డి, నారపాక రమేష్, అశోక్, మధు, మండల నాయ కులు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



స్వతంత్ర సమరయోధులు తెలంగాణ పోరాట రాజకీయ యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు శనివారం రాజరాంపల్లి గ్రామంలో జగిత్యాల చౌరస్తాలో కేక్ కట్ చేసి నివాళులర్పించి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రాజారాంపల్లి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





## ఆచార్య కొండ లక్ష్మణ్ సేవలు చిరస్మరణీయం

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం పరిపాలన నుండి స్వాతంత్రం, దాని తర్వాత కూడా ఒక రూపం ఇవ్వాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, మన రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన



త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ్యులుగా సేవలు అందించారని, మలిదశ ఉద్యమానికి వేదిక అందించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ కృషిని గుర్తించి ప్రభుత్వం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టిందని, అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని , చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, పద్మశాలి, బి.సి. కుల భాంధవులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ. ఓ. , సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**- 10 గొర్రెలు మృతి**

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ సమీపంలో రాజీవ్ రహదారి పై వెళ్తున్న గొర్రెల మంద పై ఆర్టీసీ బస్సు దూసుకెళ్లడంతో 10 గొర్రెలు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కరీంనగర్ 2 డిపో ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు కరీంనగర్ నుండి గోదావరిఖని వైపు వెళ్తున్న క్రమంలో రోడ్డు పక్కన వెళ్తున్న గొర్రెల మంద పైకి దూసుకెళ్లడ ంతో కూకట్ల రాజయ్యకు చెందిన పది గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. పలు గొర్రెలకు గాయాలు అయ్యాయి. ప్రమాదంలో మృతి చెందిన గొర్రెలను చూసి రాజయ్య బోరున విలపించాడు. తమ కుటుం బానికి జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో తీవ్రంగా నష్టపోయా మని, న్యాయం చేసి నష్ట పరిహారం చెల్లించాలని సంబంధిత అధికారులను రాజయ్య డిమాండ్ చేశారు.

## అక్రమ మద్యం,గుట్కా అమ్మకాల పైన చర్యలు తీసుకోవాలి

**సూర్య,మంథని రూరల్**



అక్రమ మద్యం,నిషేధిత గుట్కా అమ్మకాల పైన చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు రాసినట్లు మంథని మండలం ఉప్పట్ల గ్రామానికి చెందిన బడికల సతీష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో బెల్ట్ షాపులతో అక్రమ మద్యం అమ్ముతున్నటువంటి వ్యక్తి పైన వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏకంగా గవర్నమెంట్ వాటర్ ట్యాంక్ నే పర్మిట్ రూమ్ గా వాడుకుంటూ అక్రమ మద్యం,నిషేధిత గుట్కా విచ్చలవిడిగా అమ్ముతున్నటువంటి వ్యక్తి పైన వెంటనే చర్యలు తీసుకోవాలనీ తెలిపారు.బెల్ట్ షాప్ ల వల్ల గ్రామంలో మహిళలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,బెల్ట్ షాపు నిర్వాహకుల పైన ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని భవిష్యత్తులో బెల్ట్ షాప్ నిర్వహించకుండా చూడాలని ఆయన కోరారు.

## ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- నైపుణ్య కోర్సులతో ఉపాధి గ్యారంటీ..**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం పెద్దపెల్లి ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటిఐ సెంటర్ లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. ఏ.టి.సి నందు నైపుణ్య శిక్షణ పొందిన పిల్లలకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేత్తనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏ.టి.సి లో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో ఏ.టి.సి లో 250 పైగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. పెద్దపల్లి లలో ఐటిఐ ఏర్పడి 65 సంవత్సరాలు దాటిందని, ఇక్కడ కోర్సులు చేసిన అభ్యర్థులు సింగరేణి లో కూడా అనేక అవకాశాలు పొందారని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని



అన్నారు.తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏ.టి.సి కోర్సుల వైపు కూడా తమ పిల్లలను ప్రోత్సాహించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఐటిఐ ప్రిన్సిపల్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై అనుచిత వ్యాఖ్యలు శోచనీయం

**- కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భారత అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సిద్దిపేట కు చెందిన న్యాయవాదులు ప్రొద్దుటూరు శ్రీకాంత్, ఎం మురళీమోహన్ రావు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్ ) పెద్ద పల్లి జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్ శనివారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి జె ఐ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన న్యాయ వాదులను బార్ కౌన్సిల్ నుండి తొలగించాలని కోరారు. భవిష్యత్తులో అత్యున్నతమైనటువంటి న్యాయవ్యవస్థ పట్ల అగ్రకులాల మనువాదపు చాందస భావాలు గల వ్యక్తులు చేస్తున్న వెకిలి వాక్యాలు పునరావృతంగా కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా దుర్గా దేవి పల్లకి సేవ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ భవాని యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దుర్గా దేవి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వాడవాడ ఊరేగింపుగా భక్తులు, మహిళలు కోలాటంతో వెళ్తూ మహిళలు మంగళ హారతులతో వచ్చిదుర్గా దేవిని దర్శించుకున్నారు. రాత్రి భారీ వర్షంకురిసినా కూడా లెక్కచేయకుండా భక్తులు దుర్గామాత పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని దీక్షపరులు, శ్రీకాంత్, శేఖర్ ,అనిల్ బన్నీ ,సన్నీ ,ప్రీతం సాయి, రాకేష్, భక్తులు, తిరుపతి, హరీష్ పెద్ద కురుమ శేఖర్, శ్రీరామ్, సతీష్, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సాయంత్రం మహిళా ఉద్యోగులు ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ యాకన్న మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు. మండల ప్రజలందరూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆవరణలో బతుకమ్మ వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మలతో ఆడుతూ పాడుతూ సందడి చేశారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్. సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం వివిధ ఆకృతులతో తయారుచేసిన బతుక మ్మలు పేర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేసి అలరించారు.

## గ్రామాలకు వీధిలైట్లు అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయితీలకు విద్యుత్ లైట్లను అందజేసినట్లు మండల పంచాయతీ అధికారి ఎండి ఆరిఫ్ హుస్సేన్ తెలిపారు. బతుకమ్మ మరియు విజయ దశమి ఏర్పాట్లలో భాగంగా మండల కార్యాలయంలో 24 గ్రామాలకు గౌరవ కలెక్టర్ పంపించిన 50 &100 LED బల్బులను పంపిణీ చేశామన్నారు. జిల్లా కలెక్టర్ కు మండల ప్రజల తరపున, పంచాయతీ కార్యదర్శుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో బతుకమ్మ సంబరాలు

## - పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, సాంప్రదాయ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు కమిషనరేట్‌కు చెందిన మహిళా సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌లు  కుటుంబ సమేతంగా హాజరయ్యారు. కమిషనరేట్‌కు చెందిన మహిళా ఉద్యోగులు తమ తమ బతుకమ్మలను తీసుకువచ్చి, సాంప్రదాయ బతుకమ్మ పాటలతో, పూల



అందాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అస్త్ర కన్వెన్షన్ హాలు బతుకమ్మలతో కళకళలాడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవం, సాంప్రదాయం, సమైక్యతకు ప్రతీక. మహిళలు ఉద్యోగాల్లోనూ, కుటుంబాల్లోనూ సమానంగా వెలుగొందుతున్నారు. ఇలాంటి పండుగలు మహిళా శక్తిని ప్రపంచానికి చాటుతాయి" అని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "బతుకమ్మ లాంటి పండగలు, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి. సమాజానికి కూడా ఇవి ఒక





స్ఫూర్తి" అని అన్నారు. ఉద్యోగులు కేవలం సేవలకే పరిమితం కాకుండా, సాంస్కృతిక విలువలను కాపాడుతూ పండుగను ఘనంగా జరపడం వారిలో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తుందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి కిరీటమణి అని, ఈ పండుగలో ఉద్యోగులు, మహిళలు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ కి చెందిన మహిళా పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

## - సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన కవ్వంపల్లి

సూర్య, శంకరపట్నం

రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కేశవపట్నంలోని రైతు వేదిక వద్ద 81 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో 2021లో వివిధ కారణాలతో రోగాల బారిన, ప్రమాదాల బారిన పడి చికిత్సలు చేయించుకున్న బాధితులు నేడు తెలంగాణ



ప్రత్యేక రాష్ట్రంలో ప్రజా పాలనలో ఎమ్మెల్యే ప్రజా భవన్ కు వచ్చి తమకు ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించాలని కోరడంతో ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు తగిన న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులంతా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని, సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తిరుపతి, ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్యలు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతల్లారా... అసత్య ప్రచారాన్ని ఆపండి...

సూర్య జమ్మికుంట

రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే జమ్మికుంట పట్టణంలో 15



కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు కానీ స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు బిజెపి నాయకులు సైతం తామే అభివృద్ధి నిధులు మంజూరు చేయించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు గత జూన్ నెలలో హుజురాబాద్ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు హుజురాబాద్ జమ్మికుంట పట్టణంలో స్థానిక కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్లను నాయకులను పుర ప్రముఖులను సంప్రదించి అత్యవసరంగా పనులను గుర్తించి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా హుజురాబాద్ కు జమ్మికుంటకు 15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయించాడని తెలిపారు కానీ కొందరు ప్రతిపక్ష నాయకులు తామే నిధులు మంజూరు చేయించామని అసత్య ప్రచారం చేసుకుంటున్నారని ఆ ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు ఇప్పటికైనా సదరు నాయకులు ఫేక్ ప్రచారాన్ని ఆపి నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి,మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్‌రవీందర్ పాల్గొన్నారు.

## గాందేయ మార్గంలో ఉద్యమం చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

సూర్య జమ్మికుంట

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తులలో కొండ లక్ష్మణ్ బాపూజీ




ప్రముఖుడని, ఆయన ఆశయాలను అందరూ కడదాక కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందంలతో ఈ ఈ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి పల్లకి సేవ

సూర్య కరీంనగర్

విద్యానగర్ మిత్ర యూత్ ఆధ్వర్యంలో 21వ సారి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతున్నది ఆరవ రోజు క్యాత్యాయని  రూపం లో దర్శనమిచ్చిన అమ్మవారు  సాయంత్రం



అమ్మవారి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

సూర్య కరీంనగర్

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో బీసీ జేఏసీ నాయకులు పాల్గొని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్‌తోపాటు, నాయకులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో "అన్న ప్రసాద వితరణ"

సూర్య రామడుగు

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో శ్రీ హరి హర క్షేత్రం  వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో స్థానిక యువకుల ఆధ్వర్యంలో 12వ వార్షిక దేవీ నవరాత్రి ఉత్సవాల్లో



భాగంగా శనివారం స్త్రీ మూర్తులచే కుంకుమ పూజా నిర్వహించి తదనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. పిండి వనిత రాజిరెడ్డి, అన్నం మధుమిత నరేందర్ రెడ్డి, మందల సుస్మిత గోపాలకృష్ణారెడ్డి, దంపతులు అన్న ప్రసాద్ వితరణ సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ మూర్తులు నిర్వాహకులైన యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## "దివ్యాంగులను" సన్మానించిన "జాడి బాల్ రెడ్డి"

సూర్య రామడుగు

కరీంనగర్ పట్టణం 18వ డివిజన్ రేకుర్తి విజయ దుర్గ కాలనీలో పీఎం మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా భాగంగా పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ పీఎం మోడీ అన్ని



వర్గాల వారిని గుర్తిస్తున్నారని పేద అన్ని వర్గాల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్నారని అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ గంట్ల నరసింహారెడ్డి బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

సూర్య కరీంనగర్ టౌన్

కరీంనగర్ సర్కిల్ ఆఫీసులో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పర్యవేక్షక ఇంజనీరు మేక



రమేష్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో డిఇలు కే ఉపేందర్ జంపాల రాజం పి చంద్రమౌళి  ఎస్సే ఓ రాజేంద్రప్రసాద్ ఏవోలు లక్ష్మణ్ అరవింద్ ADEలు నాయిని అంజయ్య జి శ్రీనివాస్ కిరణ్ కుమార్ పంజాల శ్రీనివాస్ గౌడ్ పి ఓ బండారి చంద్రయ్య రఘుపతి శ్వేత లావణ్య సంపత్ కుమార్ మునీందర్ రమేషు సజియా తబుసం మంచాల రమేష్ కుసుమ శ్రీనివాస్ శ్రీహరి బీసీ సత్యనారాయణ పార్వతి షఫీ విష్ణు మాధవి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

సూర్య,రాయికల్

దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శనివారం రోజున అమ్మవారి సన్నిధిలో వేద పండితులు మరిగంటి రామకృష్ణ ఆచార్యుల



వైదిక నిర్వహణలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం కి చెందిన ఉత్సవ మూర్తులకు యాదాద్రి,వేములవాడ దేవస్థానములకు చెందిన వేద పండితుల చే కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 4000 మంది భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంనకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ మిత్ర యూత్ సభ్యులు,నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు "పండగపూట పస్తులేనా"?

## - మూడు నెలల జీతాలు లేక "అవస్థలు పడుతున్న కార్మికులు" - నిధులువిడుదల చేయాలని కార్మికుల డిమాండ్

**సూర్య రామడుగు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయింది. కాగా ఈ నేపథ్యంలో గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలలో మల్టీపర్పస్ పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలల జీతాలు ప్రభుత్వం ఇవ్వడం లేదు. కార్మికులు ప్రతిరోజు గ్రామాలలో ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం వరకు గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ మురికి కాలువలలో చెత్తా చెదారంను తొలగించి పనిచేస్తున్నారు. అలాగే గ్రామంలో ప్రజలందరికీ తాగునీటి కోసం నీటి సరఫరా పంపుఆపరేటర్ ద్వారా సరఫరా జరు




గుతున్నాయి. గ్రామాల్లో అన్ని వీధులలో రాత్రి వేళల్లో చీకటి ఇబ్బంది ఉండకుండా పారిశుద్ధ్య కార్మికులలో మల్టీపర్పస్ ఎలక్ట్రిషన్ గా పనిచేసే కార్మికులు చెడిపోయిన వీధిలైట్లను ఎప్పటికప్పుడు అమర్చుతూ చీకటి నుండి ఇబ్బంది లేకుండా చేస్తున్నారు. గ్రామాల్లో ప్రతినిత్యం లేచినప్పటి నుండి రాత్రి నిద్ర పోయే వరకు అహర్నిశలు పనిచేస్తున్నప్పటికీ గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదు. దీంతో బతుకమ్మ దసరా పండుగ ఖర్చులకోసం డబ్బులు లేకుండా పస్తులు ఉండే పరిస్థితి దాపురించింది. దీంతో కార్మికుల కుటుంబాల్లో జీతాలు ఇవ్వకపోవడంతో ఆందోళనలో ఉన్నారు. మరి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల జీతాలు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.

## దివ్యాంగులకు సన్మానం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం 18వ డివిజన్ రేకుర్తి విజయ దుర్గ కాలనీలో పీఎం మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా భాగంగా పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ పీఎం మోడీ అన్ని వర్గాల వారిని గుర్తిస్తున్నారని అలాగే పేదవారికి, అన్ని వర్గాల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్నారని అలాగే పేదవారి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ గంట్ల నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర మంత్రిని కలిసిన బ్రిడ్జి జేఏసీ ప్రతినిధులు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం యాస్వాడ బ్రిడ్జి సమస్య పరిష్కారానికి బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారు. శనివారం నాడు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 1500 మంది ప్రజలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ని, ఎమ్మెల్యే కొంపల్లి సత్యనారాయణ విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా యాస్వాడ మీదుగా బ్రిడ్జి మార్పు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి మహాశక్తి ఆలయంలో వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మి లక్ష్మణ్, గంప వెంకన్న, న్యాత సుధాకర్, విలాసాగారం రామచంద్రం, కె. తిరుపతి, పుల్లెల రాము, పుల్లయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు. గన్నేరువరం, మైలారం, మాదాపూర్, హనుమాజీ పల్లె, కాసింపేట్ తదితర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## దసరా కానుకగా కరీంనగర్ నియోజకవర్గానికి 4 వేల ఇందిరమ్మ ఇండ్లు

### - లబ్ధిదారుల్లో హర్షం...

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నియోజకవర్గ పేదల సొంతింటి కలను నెరవేర్చుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా కానుకగా 4 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. ఈ నిర్ణయంతో నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావుకు ముఖ్యమంత్రి అప్పగించారు. ఆయన అధికారులతో సమన్వయం చేసి సత్వరమే లబ్ధిదారుల వద్దకు ప్రొసీడింగ్స్ చేరేలా కృషి చేశారు. అదనంగా నియోజకవర్గంలో మరో 4 వేల ఇందిరమ్మ ఇండ్లు రెండో విడతలో మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో సొంతింటి కల నెరవేరబోతుందన్న ఆనందంలో ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ-దసరా వేడుకలను రెట్టింపు ఉత్సాహంతో జరుపుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

## రెనే హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్**




ప్రపంచ గుండె దినోత్సవం (సెప్టెంబర్ 29, 2025) సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెనే హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత గుండె మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో పెద్దలు, చిన్నారుల గుండె సమస్యలపై నిపుణ వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేస్తారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. జి. వీరారెడ్డి, రెనే హాస్పిటల్స్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారు స్వామి, డైరెక్టర్ డా. రజిని ప్రియదర్శిని ఈ శిబిరాన్ని ప్రారంభించనున్నారు. కరీంనగర్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



స్వాతంత్ర సమరయోధుడు, తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని నేడు కరీంనగర్ లోని ఎన్టీఆర్ బైపాస్ వద్ద గల ఆయన విగ్రహానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించినారు.

## కొండా లక్ష్మణ్ నిస్వార్థ లక్షణాలు అందరికి ఆదర్శం

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి


**సూర్య హుజూరాబాద్**



రాజకీయాలలో ఎంతో మంది నాయకులు ఉన్నప్పటికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన నిస్వార్థపరమైన రాజకీయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలో బాపూజీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, అంకటి వాసు, బొరగాల సారయ్య, సబ్బని రమేష్, యాళ సంజీవ రెడ్డి, మహమ్మద్ అజార్, పోతుల సంజీవ్, నాసాని కేశవ్, మోతె తిరుపతి, మంచికట్ల సదానందం, నీలం రవీందర్, తూర్పాటి రాజశేఖర్, పర్థం విజయ్, తూర్పాటి సురేష్, సబ్బని రాజేందర్, కుడికాల భాస్కర్, చిలుకమారి శ్రీనివాస్, ఇప్పప్పకాయల సాగర్, గాజంగి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా దేవి అవతారంలో అమ్మవారు

**సూర్య కరీంనగర్**



శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగం గా మహాశక్తి దేవాలయంలో ఆరవ రోజు శనివారం, శ్రీ లలిత దేవి అవతారంలో, గాజుల అలంకరణలో శ్రీ మహాదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసారు.

### ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి ఉషు పోటీలలో భగవతి విద్యార్థి ప్రతిభ

**సూర్య కరీంనగర్**



ఈ నెల 26వ తేదీన మహబూబ్ నగర్‌లో జరిగిన ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి ఉషు పోటీలలో స్థానిక భగవతి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కే. స్నితిక అద్భుత ప్రతిభ కనబరచి మొదటి బహుమతిని, బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ బి.రమణ రావు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్నితిక రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి అండర్ 17 విభాగంలో మొదటి బహుమతిని, బంగారు పతకాన్ని గెలుచుకుంది అని తెలిపారు. పట్టుదల ఉన్నట్లయితే ఏదైనా సాధించవచ్చని, నేడు విద్యార్థులను కేవలం చదువులోనే కాకుండా ఆటల పోటీలలో కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రత్యేకంగా బంగారు పతకంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహనలో ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఎం.ఏడ్ పరీక్షల ప్రణాళిక విడుదల

**సూర్య కరీంనగర్**




శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కోర్సులకు పరీక్ష తేదీలను నిర్ణయించామని విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని పరీక్షల నియంత్రణ అధికారి తెలిపారు. ఎం.ఫార్మసీ రెండవ సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 7 నుంచి 15 వరకు జరుగుతాయని తెలిపారు. బి ఫార్మసీ రెండవ సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 6 నుంచి 18 వరకు, నాలుగో సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 7 నుంచి 17 వరకు జరుగుతాయన్నారు. ఎం.ఏడ్ రెండో సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 6 నుంచి 18 వరకు జరుగుతాయని పై పరీక్షలన్నీ ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తామని మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైట్ లేదా ఆయా కళాశాలల్లో సంప్రదించవలసిందిగా శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డి. సురేష్ కుమార్ తెలిపారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**



నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చౌక్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వర్షాల బీభత్సంతో పంటల నష్టం

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు, ఆముదాలపల్లి, మొలంగూర్, ధర్మారం తదితర గ్రామాల్లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సుమారు 150 ఎకరాల వరి పొలాలు నీటమునిగాయని మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేశ్ వెల్లడించారు. మహిళా రైతు చింతిరెడ్డి శిరీష సహా రైతులు తమ 14 ఎకరాల పంట నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్ష బీభత్సంతో రైతులు తీవ్ర ఆందోళనలో మునిగారు. ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

# ఇక పల్లెల్లో స్థానిక సందడి..

- జడ్పిటిసి ఎంపిపి స్థానాల రిజర్వేషన్లు ఖరారు..
- తిమ్మాపూర్ మండలంలో ఎంపిపి ఎస్సీ రిజర్వుడు.. జడ్పిటిసి స్థానం బీసీ మహిళకు కేటాయింపు..
- ఆశావాహుల్లో జోష్.. అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రంగంలోకి..

**సూర్య తిమ్మాపూర్**

గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం అప్పుడే వేడెక్కింది. కొద్ది గంటలో స్థానిక సంస్థల స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఖరారు చేసే పనిలో ఎన్నికల కమిషన్ ఉంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసింది. దీంతో బీసీ వర్గాల్లో వర్షాతిరేకం వ్యక్తం అవుతున్నది. రాష్ట్ర చరిత్రలోనే బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్ కల్పించడం రికార్డు బ్రేక్. ఎన్నికలు అత్యంత త్వరగా నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ అన్ని రకాలుగా సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎంపిపి జడ్పిటిసి స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేశారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావాహులు అదృష్టాన్ని పరీక్షించేందుకు కథనరంగంలోకి దూకనున్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా ఉన్నవారు తిమ్మాపూర్ మండలంలో ఎంపిపి జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు ఇప్పటి నుంచే ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. తిమ్మాపూర్ మండలంలో ఎంపిపి స్థానం ఎస్సి రిజర్వుడుకు కేటాయించారు. ఎస్సీ వర్గానికి చెందిన వారిలో మహిళా లేదా పురుషుడు పోటీ చేసే అవకాశం ఉంది. మొదట మండలంలో ఎక్కడి నుంచైనా ఎంపిటీసీగా ఎస్సీ వర్గానికి చెందినవారు విజయం సాధిస్తే ఆ తర్వాత ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకునే



అవకాశం ఉంది. జడ్పిటిసి స్థానం మాత్రం బీసీ మహిళకు కేటాయించారు. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీ బిజెపి బీఆర్ఎస్ తో పార్టీ ఇతర పార్టీలు ఎవరెవరిని ఎంపిపి అభ్యర్థిగా జెడ్పిటిసి అభ్యర్థిగా నిలబెట్టాలనీ కసరత్తు చేస్తున్నాయి. గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చి విజయం సాధించేలా ఇప్పటినుంచే ప్రణాళికను రచిస్తున్నారు. మానకొండూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నుంచి ఎవరెవరిని ఎంపిపీగా జెడ్పిటిసిగా నిలబెట్టాలనే పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్లతో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చర్చిస్తున్నారు. దీంతోపాటు గ్రామాల్లో రిజర్వేషన్లను బట్టి ఎంపిటీసీలుగా ఎవరైతే బాగుంటది..ఎవరైతే విజయం సాధిస్తారు.. ఆర్థికంగా బలం ఉన్న వారు ఎవరు ఉన్నారు అనే అంశంపై ఎమ్మెల్యే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఒక్క స్థానాన్ని జార విడుచుకోకుండా ప్రతి ఒక్క ఎంపిటీసీ స్థానాన్ని గెలవాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇతర పార్టీలు వారిని ఓడించాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. బీఆర్ఎస్ నేతలు తిమ్మాపూర్ మండలంలో అత్యధికంగా ఎంపిటిసి స్థానాలు సాధించి ఎంపిపిని కైవసం చేసుకునేందుకు పావులు కలుపుతున్నారు. అదేవిధంగా జడ్పిటిసి స్థానాన్ని సైతం గెలిపించుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. అదేవిధంగా బిజెపి సైతం అత్యధిక స్థానాలు విజయం సాధించడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎంపిపి జడ్పిటిసికి సంబంధించిన రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో కొందరు నేతలు నిరాశ చెందుతున్నారు. ఎప్పటినుంచో పోటీ చేస్తామని భావించినా రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో మదన పడుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఇతర పదవుల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా దసరా పండుగకు ముందే స్థానిక సంస్థల సందడి గ్రామాల్లో మొదలు కావడం విశేషం. మొదట ఎంపిటిసి జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికలకు ప్రాధాన్యం సంతరించుకుంది. వీటి తర్వాత సర్పంచ్ల ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధంగా ఉంది. ఆదివారంలోగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. మొత్తానికి గ్రామాల్లో స్థానిక సంస్థల సందడి అప్పుడే వేడెక్కింది.



# మచ్చలేని నేత కొండా లక్ష్మణ్ బాపూజీ

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఘన నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమ పతాక, చేనేత సహకారోద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘన నివాళి అర్పించారు.బాపూజీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఉపసభాపతి, మంత్రి, ఎమ్మెల్యేగా అనేక పదవులు చేపట్టినా మచ్చలేని నాయకుడిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన నివాసాన్నే త్యాగం చేసిన బాపూజీ నిజాయితీకి ప్రతీక, బలహీన వర్గాల స్ఫూర్తిదాయకుడు, తెలంగాణ ఉద్యమ యోధుడని కొనియాడారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు చౌరస్తాలో గల లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ , బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, అధికారులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బతుకమ్మ సంబరాల్లో భాగంగా శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మహిళలు సమిష్టిగా బతుకమ్మ ఆడటం వల్ల సాంఘీక ఐక్యత బలపడుతుందని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన పేర్లతో బతుకమ్మ పండగ మహిళలు నిర్వహిస్తారని, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ కాగా ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునగ, బంతి, రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట,పాటలతో పండుగ చేసుకోవడం నిజంగా కన్నులపండుగలా ఉందనిఈ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంన్నారు. మహిళా అధికారులు,సిబ్బంది ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పడుతూ బతుకమ్మ ఆడారు. మహిళలు బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద జాగ్రత్త వహించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లు చేసినట్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డిడబ్ల్యూవో నరేష్,మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏటీసీ నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మండేపల్లిలో ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విప్

**సూర్య తంగళ్లపల్లి**

విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.రూ. 2,324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటీఐ సెంటర్లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) అప్ గ్రేడ్ చేస్తుండగా,వాటిని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో శనివారం ప్రారంభించగా,తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఆరు కోర్సులతో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం(ఏటీసీ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పరికరాలు, యంత్రాలు, వాటి పనితీరును పరిశీలించారు.ప్రభుత్వ విప్ మాట్లా డుతూ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ బాధ్యతలు చూస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారని వివరించారు.



మారుతున్న కాలానికి అనుగుణంగా యువత,విద్యార్థులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా కంపెనీ అవసరాలు తీర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని తెలిపారు.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ కేంద్రాలు ఈరోజు ప్రారంభించారని వివరించారు.రుద్రంగిలో రూ. 43 కోట్లతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏటీసీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.ఏటీసీల్లో నైపుణ్య శిక్షణ పొందిన యువతకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేతనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏటీసీలో విద్యార్థులకు నేర్పిస్తున్నామని వివరించారు. జిల్లాలోని ఏటీసీలో 172 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఇంజనీరింగ్,ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏటీసీ కోర్సుల వైపు కూడా ప్రోత్సాహించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా యువత బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి,తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్,సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, మండల కాంగ్రెస్ నాయకులు,వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.





# కోర్టు ఆవరణలో బతుకమ్మ పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ కోర్టులో శనివారం న్యాయ మూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సంబరాలలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరి ఏరోళ్ళ రమేష్, జూనియర్ అండ్ సీనియర్ న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



**- ఏరియా ఆసుపత్రిలో....**

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం వైద్యులు సిబ్బంది కలిసి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, డాక్టర్ రమేష్, డాక్టర్ స్రవంతి, సుజాత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



**- మున్సిపల్ కార్యాలయంలో ...**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, మెప్మా ఉద్యోగులు బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, ఆర్తి, రమా, స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో అభివృద్ధి

## - వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కృషి - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో 20 లక్షలు నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో జరిపే అభివృద్ధి పనులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి లో రాజకీయాలకు అతీతంగా అందరి సహకారం ఉండాలి అన్నారు.పోలాస చాలా పురాతన గ్రామమని, గ్రామంలో కొన్ని సమస్యలు



దృష్టికి వచ్చాయి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి తో కలిసి పని చేసి, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు.రైతు క్రిషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి,ఎంపీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందనీ, కల్లెడ లో స్థలం ఉందని క్రిషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నా అన్నారు .ఈ కార్యక్రమంలో డి ఈ మిలింద్, ఎమ్మార్వో వరంధన్,మాజీ సర్పంచ్ లు నందయ్య, చిర్ర నరేష్, శంకరయ్య, మాజీ ఎ ఎం సి చైర్మన్ దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,గడ్డం నారాయణ రెడ్డి,మల్లారెడ్డి, జైరాం సురేష్, సత్తన్న,రామ్ శంకర్,అంకం సతీష్,రాజేశ్వర్ రెడ్డి, అంజన్న,నారాయణ, ఎ ఈ లు రాజమల్లయ్య, అరే తిరుపతి,కృష్ణ కుమార్,అధికారులు, నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

# బల్దియా కార్యాలయ ఆవరణలో ఎకో-ఫ్రెండ్లీ బతుకమ్మ వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో శనివారం రాత్రి ఎకో ఫ్రెండ్లీ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడారు. రామగుండం నగరంలో అభివృద్ధి దిశగా జరుగుతున్న మార్పు స్పష్టంగా గోచరిస్తున్న విషయం గమనించి ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా సమాఖ్య వారీగా బహుమతులు అందజేశారు. కార్తీక దీపం సమాఖ్య, శాంతి సమాఖ్య, వెన్నెల సమాఖ్యలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సిరివెన్నెల, శాంతి నికేతన్ సమాఖ్యలకు కన్సోలేషన్ బహుమతులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ నగర పాలక సంస్థ మహిళా ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, స్వశక్తి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడం కనిపించింది. ఇంకా ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతీ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, మెప్మా టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ మౌనిక , సిఓ లు, ఆర్పీ లు, నగర పాలక సంస్థ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి సోదరులు

**సూర్య కోరుట్ల టౌన్**



నిజాం వ్యతిరేక పోరాట యోధుడు తెలంగాణ తొలి దశ మలిదశ పోరాటంలో ఉధృత పోరాటం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, ఆడెపు మధు, ఎంబేరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి సన్నిధిలో భక్తులకు అన్నదానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని 7వ వార్డులో విశ్వామిత్ర యూత్ ఆధ్వర్యంలో శనివారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు మాజీ ఎంపిటిసి సభ్యురాలు కొయ్యడ శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ కమలాకర్ గౌడ్ లు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శంతన్ రెడ్డి, పూర్ణచందర్, విశ్వామిత్ర, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆసిఫ్‌నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్‌లో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు సుప్రియ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను సందడిగా జరుపుకున్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజ్జన్న

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలో రూ. 9 కోట్ల 55 లక్షల 20 వేల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు పోత్కపల్లి గ్రామం నుండి రూపు నారాయణపేట గ్రామం వరకు బీటి రోడ్డు మానేరు వాగు నుండి వాటర్ ట్యాంక్ వరకు పైపు లైన్, మహిళా సమైక్య భవనం, సీసీ రోడ్లు,డ్రైనేజీ లు పలు అభివృద్ధి పనులకు రూ.8 కోట్ల 86 లక్షల నిధులతో మండలంలోని జీలకుంట, గుండ్లపల్లి గ్రామాల్లో శని వారం రోజున రూ.69 లక్షల 20 వేల రూపాయల నిధులతో గ్రామపంచాయతీ నూతన భవనం, మహిళా సమాఖ్య భవనం, ప్రహరీ గోడల నిర్మాణం, సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన శాసనసభ్యులుచింతకుంట విజయ రమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య ,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు రాకుండా చర్యలు తీసుకోండి

**-సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వరద నీరు ఉపరితల గని లోనికి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గనిని సందర్శించి, భారీ వర్షాలకు గని లోనికి వచ్చిన వరద నీటిని పరిశీలించారు. వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉపరితల గని లోనికి నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారితో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్, మేనేజర్ కె.వి.రామారావు, అధికారులు కోల శ్రీనివాస్, పులి మహేందర్, తదితరులు ఉన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ వ్యవసాయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

**- మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య.**

**సూర్య చందుర్తి**



స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ దేవాలయ ఆవరణలో శనివారం రోజున గ్రామ మండల నాయకుల ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బహుజన అభివృద్ధి కొరకు లక్ష్మణ్ బాపూజీ ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కండేయ దేవాలయ ఆవరణలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణకు గ్రామ పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్లు మొగలి రవి, వివిధ పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం మనలో ఆలోచనను పెంచుతుంది

## - సిఐ కరుణాకర్

సూర్య, హుజురాబాద్:

చదరంగం క్రీడా మనలో ఆలోచన శక్తిని పెంచుతుందని హుజురాబాద్ టౌన్ సిఐ డి. కరుణాకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని వివిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో చెస్ నెట్ వర్క్, హుజురాబాద్ మున్సిపాలిటి సంయుక్త ఆధ్వర్యంలో బాలికలకు, యువతులకు చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన చదరంగం పోటీలకు బాలికల నుండి మహిళల నుండి భారీ స్పందన లభించింది. చదరంగం నిబంధనల ప్రకారం క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడా శారీరక శక్తిపై కాకుండా మానసిక శక్తిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంతంలో చదరంగం క్రీడకు



ప్రాధాన్యత పెంచాలని, ఇక్కడున్న చదరంగం పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో చెస్ నెట్ వర్క్ సహకారంతో హుజురాబాద్ మున్సిపాలిటి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బాలికలకు మహిళలకు పోటీలు నిర్వహించిందన్నారు. మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, అదే విధంగా చదరంగంలో కూడా వారిని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో మొదటిసారిగా హుజురాబాద్ లో ఈ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చదరంగం పోటీలకు మంచి స్పందన లభించిందని అన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడా పట్ల ఇంత మంది బాలికలకు, మహిళలకు ఉత్సాహం ఉండడం చాలా గొప్ప విషయమని, వారిని ప్రోత్సహించడానికి వచ్చిన వారిని అభినందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యజ్ఞేశ్వర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏ. విజయ్ కుమార్, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, పి. దివాకర్, చెస్ నెట్ వర్క్ బాధ్యులు ఎస్. హరిబాబు, రాజన్న, జగన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**- చదరంగం విజేతలు....**

హుజురాబాద్ స్థాయి బాలికల, యువతుల చదరంగం పోటీలలో అండర్ - 15 విభాగంలో ఎస్. స్నేహ, పి. ఆకాంక్ష, యేమీనా, ఓపెన్ క్యాటగిరిలో డి. సుమలత, సాత్విక, సౌజన్యలకు బహుమతులు లభించాయి.

# జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

**- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ**

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా కలెక్టర్




పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ లు ఖరారు చేశారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సీ.ఈ.ఓ శ్రీనివాస్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.జిల్లాలోని 15 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మహిళ, జనరల్ రిజ ర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు.ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు కలెక్టర్ నివేదించనున్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

సూర్య, కరీంనగర్

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ తడిగొప్పుల శంకరయ్య పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ విద్యానగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ కళ్యాణ మండపంలో విజయదశమి



ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, "స్వ" ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ టి డి బ్యాంకు మేనేజర్ చంద్రారెడ్డి , స్వయంసేవకులు పాల్గొన్నారు.

# పర్యాటకం అభివృద్ధి చెందాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సూర్య, సెంటినరీ కాలనీ

పర్యాటకం అభివృద్ధి చెందాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ అన్నారు. సెంటినరీ కాలనీ పరిధిలోని నాలుగు నూతన బస్ స్టాండ్ వద్ద, జాతీయ పర్యాటక



దినోత్సవం సందర్భంగా పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న ఆధ్వర్యంలో చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పర్యాటకం అభివృద్ధి చెందాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలి. పర్యాటకులు మన ఊరిని సందర్శించినప్పుడు స్వచ్ఛమైన వాతావరణం, పచ్చని పరిసరాలు కనిపించాలి. ఒక్క చెట్టు నాటడం వలన సమాజానికి నీడ, ఆక్సిజన్, శుద్ధ వాతావరణం లభిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరు చెట్లను నాటి, సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ దంపతులు, సమ్మయ్య, జంగ తిరుపతి, జంగా రాజయ్య,రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జి-5 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ లో జి-5 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ అన్నారు. భూపాలపల్లి కేటీకే



ఓపెన్‌కాస్ట్-2 గనిని జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ సందర్శించారు. ఈ సందర్భంలో పిట్ హెడ్ డెలివరీ మరింతగా పెంపు దిశగా చర్యలు తీసుకోవడం,అధిక ప్రమాణాలతో బొగ్గు ఉత్పత్తి జరిగేలా సూచనలు చేశారు. అంతేకాకుండా జి-11 గ్రేడ్ బొగ్గును రామగుండం ప్రాంతానికి రవాణా చేసి రైలు డిస్పాచ్ లు పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. అధికారులు ప్రస్తుత ఉత్పత్తి స్థితిని, రవాణా ఏర్పాట్లను, పిట్ హెడ్ డెలివరీ పెంపుకు తీసుకోవాల్సిన అదనపు చర్యలను సమీక్షించారు. రాబోయే రోజుల్లో కస్టమర్ల అవసరాలను తీర్చడమే కాకుండా, రైలు రవాణా సామర్థ్యాన్ని గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోవాలని వెంకన్న జాదవ్ స్పష్టంగా సూచించారు.

# నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమం

## - హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సూర్య, రాయికల్

మండలంలోని రామాజీపేట్ గ్రామంలో నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యం లో దుర్గామాత మండపం వద్ద మహా అన్న దాన కార్యక్రమం



నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమ సందర్భంగా దేవి మండపంలో లలిత మాత సహస్ర నామ పంచాభిషేకం భవాని దీక్ష స్వాములచే నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.నవ దుర్గ సేవ సమితి సభ్యులు,మహిళలు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

# కోర్టు ఆవరణలో బతుకమ్మ పండుగ వేడుకలు

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ కోర్టులో శనివారం న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్, కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సంబరాలలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరి ఏరోళ్ళ రమేష్, జూనియర్ అండ్ సీనియర్ న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునాతన సాంకేతిక కేంద్రం (ఏ.టి.సి)వర్చువల్ ప్రారంభోత్సవం

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ ఐటీ టవర్స్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం (ఏ.టి.సి)ని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 65 ఐటిఐ సెంటర్లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసింది. అన్ని ఏటిసిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా శనివారం ప్రారంభించారు. కరీంనగర్ ఏటిసి ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ పమ్మిలాసపతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో ఏ.టి.సి లో వివిధ కోర్సులు నేర్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఏ.టి.సిలో ఇప్పటికే వివిధ రకాల కోర్సులు ప్రారంభమయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏ.టి.సి కోర్సుల వైపు కూడా తమ పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, టీజీఐసీ జోనల్ మేనేజర్ మహేశ్వర్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.





# కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు బతుకమ్మ సంబరాలు

సూర్య, కరీంనగర్

కరీంనగర్ కమీషనర్ అఫ్ పోలీస్ గౌస్ ఆలం ఆదేశానుసారం అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ కరీంగర్ రూరల్ జి. విజయ్ కుమార్, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు బతుకమ్మ సంబరాలు కోలాహల మధ్యన పూలు, డప్పులతో అంగరంగ వైభవంగా, ఘనముగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఏ. నిరంజన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ ఏ. లక్ష్మ రెడ్డి, యస్. ఐ, అంజద్ %ూూ×% , మహిళా సిబ్బంది, ఇతర సిబ్బంది మరియు కరీంనగర్ రూరల్ మండల మహిళలు పాల్గొని విజయవంతం చేసినారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా జి. విజయ్ కుమార్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ పాల్గొన్నారు. ఆ తరువాత డప్పు చప్పుళ్లతో, మహిళల కొలటలు ఆడుతూ బతుకమ్మను కరీంనగర్ లోని హెడ్ క్వార్టర్స్ కు తీసుకువెళ్లడం జరిగింది.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ -రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా కుండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట జీవితమే అందరికీ ప్రేరణ అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేసిన తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం జరిగే పోరాటానికి మద్దతుగా తన ఇంటిని సైతం త్యాగం చేసిన మహనీయుడని వెల్లడించారు. రైతుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అను నిత్యం పోరాడిన మహనీయుడు అన్నారు. నిజాం సంస్థానాన్ని ఎదిరించి ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన తొలి దశ పోరాటయోధుడని కీర్తించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అసలైన జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీనే అన్నారు.గాంధీయ మార్గంలో సమాజంలోని అనేక సమస్యలపై పోరాడిన ఘన మైన చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీదని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేల రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో తీసుకురావడం శుభపరిణామమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణలతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి నాయకులు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కూతురు ఎంపీడీవో

**- గ్రూప్ 4 నుంచి గ్రూప్ 1 వరకు అన్నింటిలో ఉద్యోగాల సాధన**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో హెడ్ కానిస్టేబుల్ కూతురు ఎంపీడీవో పోస్టు సాధించింది. కరీంనగర్ మండలం వల్లంపహడ్ గ్రామానికి చెందిన సాధినేని రాజు, లావణ్య దంపతులకు ప్రియాంక, ఐశ్వర్య ఇద్దరు కూతుర్లు. హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రాజు ఉద్యోగరీత్యా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో స్థిరపడ్డారు. ప్రియాంక ఉన్నత ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో 2020 నుండి యూపీఎస్సీ ప్రిపరేషన్ అవుతుంది. ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-4 లో 457, గ్రూప్-3 లో 244 ర్యాంకు సాధించింది. ఉస్మానియా యూనివర్సిటీ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రియాంకకు గ్రూప్-1 లో ఎంపీడీవో పోస్టు సాధించింది. ఈ మేరకు శనివారం రాత్రి హైదరాబాద్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీవో గా నియామక పత్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా అందుకుంది. మొదటి ప్రయత్నంలోనే ఎంపీడీవో గా ఉద్యోగం సాధించిన ప్రియాంకను పలువురు అభినందిస్తున్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్:**

తెలంగాణ ఉద్యమ దార్శనీకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో బస్ డిపో క్రాస్ రోడ్ వద్ద శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బాపూజీ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించదగిన గొప్ప నాయకులలో ఒకరని, ఆయన జీవితం పోరాటాలకు, త్యాగాలకు మారుపేరుగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. 1952లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా పని చేశాడని, 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేశారని అన్నారు. ఆయన జీవితం తెలంగాణ సమాజానికి ఆదర్శమని అన్నారు. కాగా ఈ సందర్భంగా బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు బస్ డిపో క్రాస్ రోడ్ వద్ద భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు. బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని శనివారం నాడు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం.కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దేవతలుగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆర్.జి-3 ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు, కొలిపాక వెంకట లక్ష్మీనాగేశ్వరరావు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టోటు జీఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజేశం, ఆర్. రాజేశ్వరి, శ్యామల తో పాటు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల పంపిణీ

**సూర్య, ఎండపల్లి**



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కార్యకలాపాల గురించి ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా గవర్నర్ సింహారాజు కోదండరాం వివరించారు. .అలాగే ఇటీవలి వర్షాల వల్ల నష్టపోయిన వారికి సహాయం చేయడానికి, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ , మండల వ్యాప్తంగా 45 మంది నివాసితులకు 25 కిలోల బియ్యం,తో పాటు 27 రకాల , సుమారు రెండు లక్షల 70 వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు లయన్ సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షులు లయన్ టి రమణారెడ్డి, కోఆర్డినేటర్ లయన్ ఏలాటి, చంద్రారెడ్డి , క్లబ్ సెంబర్ చైర్ పర్సన్, వన్నెల అంజన రెడ్డి, క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ లయన్ సామ రెడ్డి, కార్యదర్శి,లయన్ దుంపేటి తిరుపతి, సర్వీసెస్ చైర్ పర్సన్ లయన్ గడ్డం నంది రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాబుజీ జయంతి వేడుకలు

**సూర్య, కరీంనగర్**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో ని సమావేశం మందిరంలో కొండా లక్ష్మణ్ బాబుజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ వేడుకలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సొలొమాన్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి (ఆపరేషన్ ), డిప్యూటీ పర్సనల్ మేనేజర్ విలాస్ రెడ్డి, కరీంనగర్ బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (ATM) మల్లేశం, అకౌంట్ ఆఫీసర్ శంకరయ్య, ED to సెక్రటరీ కి. యుగంధర్ రెడ్డి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జోనల్ సూపర్ వైజర్స్ సిబ్బంది, రీజినల్ సూపర్ వైజర్స్ సిబ్బంది పాలుగోన్నారు.

# స్థానిక రిజర్వేషన్లు ఖరారు

**- జిపి వార్డుల,ఎంపీపీ,జెడ్పీటీసీ, రిజర్వేషన్లు వెల్లడి**

**సూర్య - మానకొండూర్**



మానకొండూరు మండల ఎంపీపీ, జడ్పీటీసీ, వార్డు సభ్యుల రిజర్వేషన్లను శనివారం అధికారులు వెల్లడించారు. మానకొండూర్ ఎంపీపీ, జనరల్ మహిళ, జెడ్పిటిసి జనరల్ మహిళగా రిజర్వేషన్ ఖరారు చేసినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవో వరలక్ష్మి వెల్లడించారు. మండలంలో మొత్తం 280 వార్డులు ఉండగా ఎస్సీ మహిళ రిజర్వేషన్ 20, ఎస్సీ జనరల్ రిజర్వేషన్ 31, బీసీ జనరల్ రిజర్వేషన్ 72, బిసి మహిళ రిజర్వేషన్ 57, జనరల్ రిజర్వేషన్ 58, జనరల్ మహిళ రిజర్వేషన్ 42 వార్డులుగా ఖరారు చేసినట్లు వెల్లడించారు . మండలం మొత్తంలో 161 జనరల్ వార్డులు ఖరారు కాగా, 119 వార్డులు మహిళలకు ఖరారు అయ్యాయి. సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్ల వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది...

# దారి వెంట విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించిన సెస్ డైరెక్టర్

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని నాయిని కుంట పొలాల వద్దకు వెళ్లే దారి లో గ్రామానికి చెందిన నక్క మహిపాల్ రైతు వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ తీగలు దారికి అడ్డంగా కిందికి ఉండడంతో దారి వెంట పోయే వరి కోత యంత్రాలకు తగిలే విధంగా ఇబ్బందిగా ఉండడంతో రైతులు స్థానిక సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావుకు సమస్య గురించి గత మూడు రోజుల క్రితం ఆయన దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన శ్రీనివాసరావు సిబ్బంది సహకారంతో నూతన పొడగాటి స్తంభాలను వేయించి విద్యుత్ తీగలను ఎత్తులో అమర్చింపజేసి దారిలో విద్యుత్ తీగల సమస్య లేకుండా చేశాడు. ఈ సందర్భంగా ఆ పొలాల వైపు వెళ్లే రైతులు సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోగానే మండలంలోని ఇలాంటి సమస్యలు గానీ ట్రాన్స్ఫార్మర్ సమస్యలు గానీ లో వోల్టేజ్ సమస్యలు గానీ ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# ఆడపడుచులకు చీరల వితరణ

**సూర్య, ఎండపల్లి**



మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని, హనుమాన్ ఆలయం సమీపంలో ఏర్పాటుచేసిన దుర్గా భవాని మాత మండపం వద్ద కాంగ్రెస్ యువ నాయకులు, సంగ అరుణ రమేష్ దంపతులు, గ్రామానికి చెందిన ఆడపడుచులకు చీరలను వితరణ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ, పాడిపంటలతో ఆయురారో గ్యాలతో, సుభిక్షంగా ఉండాలని, ఆ అమ్మవారి దీవెనలు, ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని, వేడుకున్నారు, అలాగే హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తజనులతో నిండుకొని, కాగా సద్దుల బతుకమ్మ దసరా పండుగ రావడం చీరలు వితరణ చేసిన సంగ అరుణ రమేష్ దంపతులకు గ్రామస్తులు ఆడపడుచులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాచీన చరిత్ర కలిగిన స్వయంభూ ఉచ్ఛిష్ట గణపతి ఆలయం

## - పర్యటక కేంద్రంగా చేయాలని డిమాండ్

**సూర్య, శంకరపట్నం**

ఐదు దశాబ్దాల ప్రాచీన చరిత్ర కలిగిన శంకరపట్నం మండలంలోని కేశవపట్నం భయానా గుట్టలో ఆవిర్భవించిన స్వయంభూ ఉచ్ఛిష్ట గణపతి దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. వివరాలలోకి మేరకు.. సుమారు 500 సంవత్సరాల క్రితం కేశవపట్నం గ్రామ సమీపంలోని భయానాగుట్టలో వెలసిన గణపతి విగ్రహం తాంత్రిక గణపత్య సంప్రదాయంలో ప్రత్యేకత కలిగింది. అప్పటి నుండి ఈ విగ్రహం భక్తులు కోరుకున్న కోర్కెలు తీర్చుతుండడంతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పలు జిల్లాల భక్తుల మనోభావాలను నెరవేర్చే శక్తివంతమైన దేవతగా పూజించ బడుతుంది. పీఠాధిపతి నిక్లేశ్వర నంద ఆధ్వ



ర్యంలో పూజారి బక్కి మొగిలి నిత్యం పూజలు, ఆరాధనలు నిర్వహిస్తూ ఆలయ పవిత్రతను కాపాడుతున్నారు. ఈ క్షేత్రంలో తపస్సు చేస్తే భక్తుల కోర్కెలు తప్పక నెరవేరుతాయని స్థానికులతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల విశ్వాసం. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఆలయానికి తరలివస్తున్నారు. ఉచ్ఛిష్ట గణపతి రూపం హిందూ తాంత్రిక సాంప్రదాయంలో అరుదైనదిగా గుర్తింపబడుతుంది. ఇది భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని, భోగ-యోగ ఫలితాలను ప్రసాదిస్తుందని నమ్మకం. ప్రపంచ పర్యటక దినోత్సవం సందర్భంగా ఈ ఆలయాన్ని పర్యటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని పూజారులు, భక్తులు, పర్యటకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ప్రాంత ఆధ్యాత్మిక, సాంస్కృతిక విశిష్టతను ప్రపంచానికి చాటగలదని వారు ఆశిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో మౌళిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, పర్యాటక సౌలభ్యాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఈ ఆలయం చుట్టూ ఉన్న సహజ సౌందర్యం, చారిత్రక నేపథ్యం కారణంగా ఇది పర్యటకులను ఆకర్షించే అవకాశం ఉంది.

## రామకృష్ణ విద్యా సంస్థలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ విద్యా సంస్థలైన రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్వి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులతో రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ డైరెక్టర్ పల్లెల నరేష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు పూలతో దేవుని పూజిస్తాము కానీ పూలనే దేవునిగా భావిస్తూ బతుకమ్మ రూపంలో ఆ అమ్మవారిని నవరాత్రుల రూపంలో కొలుస్తూ ఆ అమ్మ ఆశీర్వాదం ఆశీర్వాదాలు తీసుకుంటూ జరుపుకునే పండుగనే ఈ బతుకమ్మ అన్నారు. జూనియర్ డిగ్రీ స్థాయిలో ఉన్న విద్యార్థినులు మన పండుగ సాంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు నేర్పిస్తూ బతుకమ్మ అంటే కేవలం డీజే పాటలు పెట్టి కాకుండా మన సాంస్కృతిని ఉట్టిపడేలాగా బతుకమ్మ పాటలు ఆడి పాడి అందరినీ అలరించారు. ఇట్టి కార్యక్రమంలో నవదుర్గల వేషధారణలో విద్యార్థినులు అందరినీ ఆకట్టుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, జూనియర్ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ గోపు మునీందర్ రెడ్డి, కే. మల్లికార్జున్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిఖిల్ భరత్ విద్యార్థినికి ఏంపిడిఓగా ఉద్యోగం

**- శుభాకాంక్షలు తెలియజేసిన కరస్పాండెంట్ మహర్షి.**

**సూర్య, మెట్‌పల్లి**



నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ పూర్వ విద్యార్థిని బాజోజి శ్రీలేఖ శనివారం విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో గా ఉద్యోగం సాధించింది. పట్టణానికి చెందిన బాజోజి శ్రీనివాస్ వినోద దంపతుల కూతురు శ్రీలేఖ నర్సరీ నుండి పదవ తరగతి వరకు నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్‌లో విద్యను అభ్యసించింది. శ్రీలేఖ గ్రూప్ వన్ ఫలితాల్లో విజయం సాధించి ఎంపిడిఓగా ఎంపికైన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి.బి మహర్షి తన పూర్వ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. తన పాఠశాలలో విద్యానభ్యసించిన విద్యార్థిని ఎంపిడిఓగా ఉన్నత స్థానాన్ని సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి కడకుంట నరేష్,కోశాధికారి ఆడెపు నరసయ్య, యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడేపురాజీవ్,ఉపాధ్యక్షులు సింగని సతీష్, కార్యదర్శి అనుమల్ల చంద్రతేజ, పోపా సంఘం అధ్యక్షులు దాసరి రామస్వామి,ఉపాధ్యక్షులు మాచర్ల స్వప్న, కోశాధికారి దాసరి కృష్ణ హరి,అష్టమవాడ పెద్దలు గూడూరు పొట్టయ్య, శ్రీరాముల వెంకటస్వామి, సామల సత్యనారాయణ,జిల్లా సంఘం కోశాధికారి తుమ్మ రాజేశం,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,గాజెంగి అశోక్,మేకల కాంతారావు, బొమ్మకంటి రాం గోపాల్,హనుమాన్ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్,మచ్చ శేఖర్,గుట్ట సత్యనారాయణ, శ్రీపతి లక్ష్మీనారాయణ,దేవనపల్లి సురేందర్,అష్టమ వాడ పెద్దలు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా దేవి మాతా అలంకరణలో అమ్మవారి దర్శనం

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమ్రాజుపల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆరో రోజు శ్రీ లలిత దేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. ఆకుపచ్చ రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన దద్దోజనం, రవ్వ కేసరి, పొంగలిని, సాయంత్రం వడలు, నేతి గారెలు నైవేద్యం సమర్పించారు. బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, పంచాక్షరి మంత్ర హవనం సాయంత్రం మాతలచే సామూహిక కుంకుమార్చన పూజలు, అనంతరం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని, సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్, ఆకాష్, పవన్, పెద్దయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై స్వామివారు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో పురాతన అనంత పద్మనాభ స్వామి కోవెల నుండి దసరా నవరాత్రులను పురస్కరించుకొని తృతీయ దినమున స్వామివారు కల్పవృక్ష వాహనంపై ఆసీనులై పురవీధుల గుండా ఊరేగారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారిని



కోరిన కొరికుల నెరవేరాలని వేడుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వామివారి సేవకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అనంతగిరిదర్ భక్తులు ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షములో కలెక్టర్ కార్యాలయములో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్ ప్రక్రియ అన్ని పార్టీల ప్రతినిధుల సమక్షంలో వారు తెలిపిన ఆక్షేపణలు నివృతి చేస్తూ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజా గౌడ్ జగిత్యాల, కోరుట్ల, మెట్టుపెల్లి రెవెన్యు డివిజినల్ అధికారులు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, యన్. శ్రీనివాస్, బి. గౌతమ్ రెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ, మదన్ మోహన్ జిల్లా పంచాయితీ అధికారి, సంభందిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు. ఇట్టి విషయములో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయడములో సహకరించిన అన్ని పార్టీ ప్రతినిధులకు, అధికారులకు కృత్ఞతలు తెలిపారు.

## గ్రామ దేవత ఆలయంలో ఘనంగా గాజుల పండుగ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలోనీ గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో మహిళలు ఘనంగా గాజుల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు,ఆడపిల్లలు అంత కలిసి ఒకరికొకరు సాంప్రదాయ పద్ధతిలో పసుపు, కుంకుమ ధరిస్తూ, గాజులు వేసుకొని పండుగ సందడి చేశారు. అనంతరం పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా ఉయ్యాల ఆటపాటల తో ఉల్లాసంగా గడిపారు. అందరూ కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవత పోచమ్మ కు తమ పిల్ల పాపలు, కుటుంబ సభ్యులు, పంటలు బాగుండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జ్ఞానోదయలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ,పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలను బతుకమ్మగా పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రతి పండుగకు పూలతో దేవుళ్లను పూజిస్తే బతుకమ్మ పండుగకు మాత్రం పూలనే దేవుళ్ళుగా పూజిస్తారని. తెలంగాణ సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రతిఏటా కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిసామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మేనేజర్ వెంకట లక్ష్మీ, వైద్యులు జంగిటి పద్మ, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

**- బిజెపి రాష్ట్ర నాయకులు మాన్య మహేష్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నిస్వార్థ సేవకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిజెపి రాష్ట్ర నాయకులు మాన్య మహేష్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్లో గల కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహం వద్ద శనివారం ఆయన జయంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠ్య పుస్తకాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఉండాలని తెలంగాణ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్య క్రమంలో బోగ గంగాధర్, ఏలిగేటి నర్సయ్య, ఓల్లాల గంగాధర్, జయ రాజు, మనపురి మహేష్, సారంగపాణి చెత్పెలీ సుధాకర్, పులి రాము, సుందరి కరి అరవింద్ మధు తదితరులు పాల్గొన్నారు.

### ఆధునిక శిక్షణతో

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**సూర్య జగిత్యాల**

ఆధునిక యంత్రాలు, పరిజ్ఞానంతో అడ్వాన్స్ ట్రైనింగ్ తీసుకోవడం ద్వారా స్థానికంగానే కాకుండా విదేశాలలో సైతం అనేక పెద్ద కంపెనీ లలో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తా యని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో కలిసి జిల్లా కేంద్రాలలో ఐటిఐ లను 6 కోట్ల 70 లక్షలతో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్‌గా ఏర్పాటు చేసి,సుమారు 45 కోట్ల యంత్ర పరికరాలుతో



ఎ టి సి కేంద్రంను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజ య్ కుమార్ శనివారం ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎ టి సి కేంద్రం ఏర్పాటుతో స్థాని క యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిం చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో యువత ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లేవారనీ, ఏటీసీ కేంద్రం ఏర్పాటుతో ఆధునిక యంత్రాలతో అడ్వాన్స్ ట్రైనింగ్ తీసు కోవడం ద్వారా స్థానికంగానే కాకుండా విదేశా లలో సైతం అనేక పెద్ద కంపెనీలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అంతేకాకుండా యువకులు తమ సొంత కంపెనీలను ఏర్పాటు చేసుకునే విధంగా అభివృద్ధి సాధిస్తారని ఎమ్మెల్యే అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని,మంత్రి శ్రీధర్ బాబుని కోరగానే 71 లక్షల అదనంగా సి సి రోడ్డు కు మంజూరు చేయటం ఆనందదాయ కం అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహకారం తో ఎ టి సి కేంద్రం మరింత అభివృద్ధి చేస్తా మని,జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని మంత్రి మాట ఇచ్చారని జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ప్రిన్సిపాల్ రవీందర్, ఎమ్మా ర్వో వరంధన్, నాయకులు అధికారులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ స్ఫూర్తితో అమ్మాయిల స్వేచ్ఛకై పోరాడుతాం

### - ఏఐఎస్ఎఫ్ అమ్మాయిల విభాగం రాష్ట్ర కన్వీనర్, కో- కన్వీనర్ నాగజ్యోతి, కండె విజేత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో అమ్మాయిలపై జరిగే అగైత్యాలకు ఆకృత్యాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ వారి సమానత్వంపై పోరాడుతామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య అమ్మాయిల విభాగం రాష్ట్ర కన్వీనర్ కో కన్వీనర్ నాగజ్యోతి కండె విజేతలు పత్రికా ప్రకటన ద్వారా తెలి పారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అమ్మాయిల పట్ల ఆకృత్యాలు ప్రేమోన్మద దాడులు పెరిగిపోతున్నా యని దాన్ని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అక్రమ రవాణా లను దేశం రాష్ట్రాలు ప్రథమ స్థానంలో ఉండడం బాధాకరమన్నారు. అమ్మాయిల పట్ల కేంద్ర రాష్ట్ర






ప్రభుత్వాలు సరైన శ్రద్ధ చూపకపోవడమే ఈ ఘటన జరుగుతున్నాయని వారు తెలిపారు. అదేవిధంగా సమాజంలో స్త్రీ సమానత్వం లేక పోవడం కూడా దానికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలపై జరిగే దాడులను ప్రేమను దాడులను అరికట్టడంలో విఫలం అవడం సమాజాభివృద్ధికి విఘాతం కలుగు తుందని వారు తెలిపారు. అనేక చట్టాలు ఉన్నప్పటికీ ఆ చట్టాలను ప్రభుత్వాలు సరైన పద్ధతులు అమలు చేయకపోవడమే ఈ ఘట నలకు కారణాలు అని తెలిపారు. నాటి సాయుధ పోరాటం నుండి నేడు అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చే బతుకమ్మ పండుగ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అమ్మాయిలు హక్కుల కోసం పోరాడుతామని తెలిపారు. ఆడపిల్లలు కోసమే బతుకమ్మ పండుగని మాట్లాడే అనేకమంది ఇలా ఆడపిల్లలను కడుపులోని చంపడం సిగ్గుచేటు అన్నారు. అందుకే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను చదవనిద్దాం ఎదగనిద్దా మని నినాదంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### - టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

**సూర్య మెట్‌పల్లి**



ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలను ఆదుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుం దని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ సుజిత్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్య మంత్రి సహాయ నిధికి సంబంధించిన 3 లక్షల 25వేల రూపాయల చెక్కులను శనివారం ఆయన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయ నిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోదీన్ పాషా,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్, టిపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,కల్లెడ గంగాధర్,సమీర్ సర్కార్,నల్లపు పోతూరాజు, శ్రీకాంత్, సీఎం సహాయనిధి లబ్ధిదారులు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య, గొల్లపల్లి**



తెలంగాణ తొలి స్వాతంత్ర్య సమర యోధుడు దేశం లో బాపూజీ అని గౌరవం దక్కిన రెండో వ్యక్తని, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం భూమయ్య అన్నారు. దేశ సేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగాజగిత్యాల జిల్లా గొల్లపల్లి పట్టణ పద్మశాలి సంఘ భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందం, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, కొక్కుల భూమయ్య, చౌటపల్లి తిరుపతి, అందే లక్ష్మణ్ గూడూరి రాజయ్య,అందే శ్రీనివాస్, అంకం అంజయ్య, సామల వీరస్వామి, గుండేటి సత్యనారాయణ, పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

## సి సి ఆర్ టీలో పాల్గొన్న తిమ్మాపూర్ ఉపాధ్యాయురాలు

**సూర్య చందుర్తి**

ఢిల్లీ లో జరిగిన సీ.సీ.ఆర్.టీ (సెంట్రల్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్) కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి చందుర్తి మండలం తిమ్మాపూర్ ఎస్. జి. టి రామగిరి స్వరాజ్య లక్ష్మి పాల్గొని ట్రైనింగ్ సర్టిఫికెట్ ను సీ.సీ.ఆర్.టి డైరెక్టర్ రాజీవ్ కుమార్ చేతుల మీదుగా ఢిల్లీలో అందుకున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి 9 మంది ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారు. రాష్ట్రపతి భవనం నుండి ఎంపిక అయినా ఉపాధ్యాయులకు ఆహ్వానం రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నా ఉపాధ్యాయురాలు స్వరాజ్య లక్ష్మి ని మండల విద్యాధికారి వినయ్ కుమార్ పీ.ఆర్.టీ.యూ.ఎస్ జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ తదితరులు అభినందనలు తెలిపారు.




## దుర్గామాతని దర్శించుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో దుర్గామాత అమ్మవారిని శనివారం రోజున చొప్ప దండి మాజీ శాసనసభ్యులు సంఖ్య రవిశంకర్ దర్శించుకుని అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొని బోనాన్ని ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.దుర్గామాత అమ్మవారి చల్లని చూపు, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని. నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రత్యేక పూజలు చేశానాన్నరు వారి వెంట సర్పంచుల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, మల్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు పిల్లి మల్లేశం, ల్యాగల రాజేశం, దుబ్బాక శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు జారీచేయాలి

### - బిజెపి నాయకులు డాక్టర్ రఘు

**సూర్య మెట్‌పల్లి**



జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు వెంటనే ప్రభుత్వం జారీ చేయాలని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని బిజెపి నాయకులు డాక్టర్ రఘు అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.ఎలక్షన్ ముందు కాంగ్రెస్ జర్నలిస్ట్ లకు ఎన్నో హామీలు ఇచ్చింది కనీసం ఒక్క హామీ కూడనెరవేర్చలేదని జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం జర్నలి స్టులకు ఇచ్చే ఒకే ఒక్క అవకాశం అక్రిడేషన్ మాత్రమే అని అది కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు అంద రికీ బస్సు పాస్ లు స్టేట్ పాస్ ఇవ్వాలని వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి హెల్త్ కార్డులో ఉన్న సమస్యలు అన్నీ తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, బిజెపి పట్టణ ప్రధా న కార్యదర్శిలు సుంకేటి విజయ్, కుడుకల రఘు, బీజేవైఎం నాయకులు గోపనవేని రమేష్ యాదవ్,చెక్కల శ్రీకాంత్, కోసగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

**సూర్య జగిత్యాల టౌన్**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు నాయకత్వంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి శని వారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి సింగం గంగా ధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, బండా రి మల్లికార్జున్, నరేందుల శ్రీనివాస్, గాదాసు భూమయ్య, తునికి అంజ య్య, వేముల దేవరాజం, సిరిపురం గంగా రామ్, బాశెట్టి ప్రభాకర్, బొందుకూరి శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ వీరన్న, రామచంద్రం, పెండం గంగాధర్ కె ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రముఖ సినీ నటుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటీవల అసెంబ్లీలో సినీ నటుడు, పద్మవిభూషణ్, డా.మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి చేసిన వ్యంగ్య వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత తీవ్రస్థాయిలో మండిపడింది.ఈ వ్యాఖ్యలపై బాలకృష్ణ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు డిమాండ్ చేశారు.శనివారం మీడియాతో మాట్లాడిన విద్యాసాగర్ రావు అసెంబ్లీ వంటి గౌరవప్రదమైన వేదికపై చిరంజీవిని ఉద్దేశించి బాలకృష్ణ వ్యంగ్యంగా మాట్లాడటం ఏ మాత్రం భావ్యం కాదని అన్నారు.గతంలోనూ బాలకృష్ణ మెగా కుటుంబాన్ని కించపరిచేలా అనేకసార్లు అవమానకరంగా మాట్లాడారని ఆయన ఆరోపించారు.వివాదాలకు దూరంగా ఉండే చిరంజీవి ఎప్పుడూ వాటిపై స్పందించలేదని, అభిమా నులుగా తాము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించామని విద్యాసాగర్ రావు తెలిపారు.బాలకృష్ణ కుటుంబం తీవ్ర



వేధింపులకు గుర్రై,జైలు పాలైనప్పుడు మెగా కుటుంబం అండగా నిలిచిందని,ఆయన కుటుంబం తిరిగి అధికారంలోకి రావడానికి కారణం మెగా కుటుంబమేనని ఆయన పునరుద్ఘా టించారు.మెగా కుటుంబం అండగా నిలవక పోయుంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకుంటే మంచి దని,ఆయన బాలకృష్ణకు హితవు పలికారు .చిరంజీవి ప్రస్తుతం రాజకీ యాలకు దూరంగా ఉంటూ,కేవలం అభిమా నులతో సామాజిక అంశాలపై దృష్టి పెడుతున్నప్పటికీ, బాలకృష్ణ పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని విద్యాసాగర్ రావు తీవ్రంగా ఖండిం చారు.బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు చిర ంజీవి అభిమానులకు, మెగా కుటుం బానికి వెంటనే బహిరంగంగా క్షమా పణ చెప్పా లని ఆయన డిమాండ్ చేశారు. మరోసారి ఇటు వంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని ఆయన హెచ్చరి ంచారు.వెంటనే స్పందించి, బహిరంగ క్షమా పణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల బాలకృష్ణ ప్రజాక్షేత్రంలో తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని విద్యాసాగర్ రావు హెచ్చరించారు.



## చిరస్మరణీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ..

### - ఘనంగా కమాన్ పూర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ చిరకాలం గుర్తుంచుకునే చిరస్మర ణీయుడు తెలంగాణ వాది స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా చేసి, తన ఇంటిని సైతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మేకల సంపత్ యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు జంగపల్లి అజయ్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, జూలపల్లి, సిద్దిపల్లె గ్రామ మాజీ ఉప సర్పంచులు పోలు దాసరి సాయి కుమార్, జాబు సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్ అనవే నా అశోక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## ప్రణుతి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు బతుకమ్మ ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు.బతుకమ్మను రంగు రంగుల పూలతో అలంకరించి,ఉయ్యాల ఆటపాటలతో ఉత్సాహం గా బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు.అనంతరం బతుకమ్మ ను చెరువు లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కటుకం రవి,కరస్పాండెంట్ మచ్చ నారాయణ,ప్రిన్సిపాల్ బందేల తిరుపతి,డైరెక్టర్ లు శివ ప్రసాద్, నరేష్,విద్యార్థినిలు పాల్గొన్నారు.



## నకిలీ వరి విత్తనాలు కొని మోసపోయిన రైతులు..

### - రోడ్డుపై బైఠాయించి నిరసన - పోలీసుల హామీతో విరమణ.

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణంలోని శ్రీ లక్ష్మీ పార్టీ లైజర్ షాప్ లో నకిలీ వరి విత్తనాలు కొని మోసపోయామని ఆరోపిస్తూ మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన రైతులు పట్టణంలోని పార్టీలైజర్ షాప్ ఎదుట, జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జూలై నెలలో దాదాపు 100 ఎకరాలకు పైగా ఓ కంపెనీకి చెందిన వరి విత్తనాలు కొని నాట్లు వేశామని తీరా ఇప్పుడు వరి మొత్తం నిప్పు పెడితే కాలిపోయి మాడి పోయిన స్థితిలో ఉందని ఆరోపించారు.నకిలీ విత్తనాలు కొని మోసపోయా మని స్థానిక వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయగా అధికారి సెలవులో ఉన్నాడని పై అధికారి అయిన ఏడిఓ కు ఫిర్యాదు చేస్తే పెద్దాపూర్ లో వ్యవసాయ పొలాలను పరిశీలించినప్పటికీ వరి విత్తనానికి సంబంధించిన కంపెనీ వాళ్ళు రాలేదని అసహనంవ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్నామని అన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు రైతులతో మాట్లాడి సోమవారం వరకు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నిరసన కార్యక్రమాన్ని విరమించుకోవాలని కోరగా రైతులు నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు.

## అదుపుతప్పి లోయలో పడిన బస్సు

### - విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో మిరుగులు

### - డ్రైవర్,కండక్టర్ కు తప్పిన పెను ప్రమాదం

### - ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

**సూర్య,మంథని రూరల్**




మంథని డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు శనివారం మంథని నుంచి ఆరేంద ,వెంకటాపూర్ కు వెళ్లిమంథనికి వస్తుండగా మార్గమధ్యలో అదుపుతప్పి లోయలో పడింది.అలాగే లోయలో పడి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం విరిగి మిరుగులు రాలాయి.దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయా ందోళనలకు గురయ్యారు. డ్రైవర్,కండక్టర్ లకు పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.మంథని నుంచి ఆరేంద,వెంకటాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం కావడం తోనే ఆర్టీసీ బస్సు అదుపుతప్పి లోయలో పడిందనీ స్థానికులు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రోడ్డు బాగు చేయాలని ప్రజలు,వాహనదారులు వేడుకుంటున్నారు.

## రామకృష్ణ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని రామ కృష్ణ డిగ్రీ, పిజీ కళాశాలలో ఆధ్వర్యంలో శనివారం ముం దస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు .విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో పాటు తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్లు హరిప్రియ, అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్,ఉపన్యాసక బృందం, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి నిరంతరం కృషి.

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ .

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో శ్రీ శ్రీనివా సాంజనేయ భవాని శంకర దేవాలయం ధర్మకర్తల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మ హోత్సవ కార్యక్రమానికి ఎమ్మె ల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తా అన్నారు. హిందూ ధర్మాన్ని ప్రేమిస్తూ ఇతర మతా లను గౌరవించాలనీ, భగవాన్ నామ స్మరణ తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.మార్కెట్ లో ఆలయ అభివృద్ధి కి అన్ని వర్గాల,కులాల సహకారం ఉందని అన్నారు. జగిత్యాల నలు వైపుల మార్కెట్ ల అభివృద్ధి కి కృషి చేయటం జరిగింది అన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మ ణ్, మాజీ కౌన్సిలర్ బోడ్ల జగదీష్,నాయకులు రవి,ఆలయచైర్మెన్ బాశెట్టి లవకుమార్,ధర్మకర్తలు గౌరీశెట్టి గణేష్,బంగ్లా శేఖర్,రాగి వెంకటేశం, వొల్లా ల సత్తయ్య,గౌరీశెట్టి సాధన,అనుమల్ల ఉమా భారతి,ఎక్స్ అఫిషియో మెం బర్ రాజన్న శర్మ,నాయకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎంపీటీసీ ల రిజర్వేషన్ లు ఖరారు

**సూర్య సారంగాపూర్**

రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల సంబంధించి ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్ ఖరారు చేసినట్లు తెలిసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జగిత్యాల నియోజకవర్గం ఎన్నికల అధికారి సర్పంచ్ ఎంపీటీసీల రిజర్వేషన్ లను ప్రకటించారు. సర్పంచ్ రిజర్వేషన్ లు ఆయా గ్రామాల వారిగా ఈ విధంగా ఉన్నాయి. అర్పపల్లి ఎస్సీ జనరల్, బట్ట పెల్లి బి సి మహిళ, భీమ్ రెడ్డిగూడెం ఎస్టి జనరల్, ధర్మ నాయక్ తండ ఎస్టీ జనరల్, కోనాపూర్ జనరల్, లచ్చనాయక్ తాండ ఎస్టి జనరల్, లక్ష్మీదేవి పల్లి ఎస్సీ జనరల్, మేడారం తండా ఎస్టీ మహిళ, నాయకపు గూడెం జనరల్, నాగు నూరు జనరల్, జనరల్ మహిళ, పెంబట్ల ఎస్సి మహిళ, పోచంపేట జనరల్ మహిళ, పోతారం బీసీ జనరల్, రేచపల్లి బీసీ జనరల్, సారంగాపూర్ బీసీ మహిళ, లచ్చక్క పేట బీసీ మహిళ రిజర్వేషన్లు ఖరారు అయినట్లు తెలిసింది. అలాగే ఎంపీటీసీ స్థానాలకు కూడా ఈ క్రింది విధంగా రిజర్వేషన్లు చేసినట్లు తెలిసింది. అర్పపెల్లి జనరల్ మహిళ, లక్ష్మీదేవి పల్లి ఎస్టీ జనరల్, పెంబట్ల బీసీ జనరల్, పోతారం బీసీ మహిళ, రంగపేట్ ఎస్సీ జనరల్, రేచపెల్లి బీసీ జనరల్, సారంగాపూర్ జనరల్ అయినట్లు సమాచారం. అలాగే సారంగాపూర్ మండల పరిషత్ ఎంపీ స్థానం జనరల్ గా, జడ్పీటీసీ బీసీ జనరల్ గా రిజర్వేషన్ అయినట్లు తెలిసింది.

## ఫిలిం సొసైటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి

### - ఎఫ్.ఎఫ్.ఎస్.ఐ సౌత్ రీజియన్ ప్రధాన కార్యదర్శి డా.పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్**

ఫిలిం సొసైటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఎఫ్.ఎఫ్. ఎస్.ఐ సౌత్ రీజియన్ ప్రధాన కార్యదర్శి డా.పొన్నం రవిచంద్ర కోరారు. శనివారం బెంగళూరు సుచిత్ర ఫిలిం సొసైటీ లో జరిగిన సౌత్ రీజియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో లాగానే అంతర్జాతీయ చిత్రాలను ప్రదర్శించుకోవడానికి ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థికపరమైన ఇబ్బందులతో అనేక ఫిల్మ్ సొసైటీలు మూతపడుతున్నాయని వాటి మనుగడకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సౌత్ రీజియన్ ఉపాధ్యక్షులు ఎన్. శశిధర అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి బి. ప్రకాష్ రెడ్డి, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు నర్వ ప్రకాష్ కఫీసో కార్యదర్శి లక్ష్మీగౌతం తదితరులు పాల్గొన్నారు



# రామగుండంలో ఏటీసీ సెంటర్ ప్రారంభం

**- పరిశ్రమ 4.0 ఆధారిత కోర్సులకు డిమాండ్ - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 65 కొత్త అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం హైదరాబాద్ నుంచి వర్చువల్ గా ప్రారంభించగా రామగుండంలోని ఏటీసీ సెంటర్ ను రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఐటీఐ సెంటర్లను ఆధునీకరించడం ద్వారా, యువతకు పారిశ్రామిక అవసరాలకు తగిన అధునాతన సాంకేతిక విద్యను అందించి ఉపాధి కల్పించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని వివరించారు. ప్రభుత్వ ఐటీఐలను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరించడం, యువతకు అధునాతన సాంకేతిక నైపుణ్యాలను అందించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుందని వివరించారు. ఈ సెంటర్ ద్వారా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని యువతకు నూతన అవకాశాలు లభిస్తాయని రాజ్ ఠాకూర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సెంటర్ రామగుండం ప్రాంతానికి మైలురాయిగా నిలుస్తుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ఈ కేంద్రం ఎంతగానో దోదపడుతుందని చెప్పారు. సంప్రదాయ ఐటీఐ కోర్సుల కన్నా ఏటీసీల్లోని పరిశ్రమ 4.0 ఆధారిత కోర్సులకు డిమాండు ఎక్కువగాఉంటుందని చెప్పుకొచ్చారు. ఇందులో రెండు, మూడేళ్లు చేసేటువంటి కోర్సులు ఉన్నాయని, ఇండస్ట్రియన్ రోబోటిక్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకాని కల్), అడ్వాన్స్డ్ సీఎన్‌సీ మెకానిక్ టెక్నీషియన్, ఆర్టీషియన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్, మాన్యుఫ్యాక్చర్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ తదితర కోర్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా సందర్భంగా విద్యార్థులు, ప్రజలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తాజా సాంకేతిక పరిజ్ఞానం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

## పండగపూట పస్తులేనా

**సూర్య - మానకొండూర్**




ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లతో ఇబ్బందులు లేకుండా దసరా పండుగను కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా జరుపుకుందాం అనుకున్న వృద్ధుల ఆశలు అడియాశలయ్యాయి. మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో తపాల కార్యాలయంలో పెన్షన్ లు పంపిణీ చేయడానికి అనుకూలమైన సౌకర్యం లేకపోవడంతో అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోస్ట్ మాన్ వృద్ధులకు పింఛన్లను పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయంలోనే ఉన్న పంచాయతీ కార్యదర్శి, కారోబార్ ఇద్దరు కలిసి పెన్షన్లు తీసుకున్న వృద్ధుల నుంచి బలవంతంగా ఇంటి పన్నులు వసూలు చేశారు. దసరా పండుగ పూట వచ్చే పెన్షన్ల నుండి ఇంటి పన్నుల పేర పెన్షన్ కట్ చేయడం ఏంటని వృద్ధులు ఆవే దన వ్యక్తం చేశారు. పెన్షన్ డబ్బులతో పన్నులు పన్నులు కడితే పండగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్ప డుతుందని వృద్ధులు మొరపెట్టుకున్నప్పటికీ వినకుండా పెన్షన్ డబ్బులతో బలవంతంగా ఇంటి పన్నులు కట్టించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతి కార్యదర్శి తీసుకున్న నిర్ణయంతో చేసేదేమీ లేక వృద్ధులు పన్నులు కట్టి నిరాశతో ఇంటికి వెళ్లిపోయారు.

## నేషనల్ కమిషన్ తో మాట్లాడి గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి

**-మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నేషనల్ కమిషన్ తో మాట్లాడి గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ అన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ పీవీకే-5 గని ఆవరణలో జరిగిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశానికి ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత అగ్రికల్చర్, రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ సభావత్ రాములు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల మీద కూలంకుశంగా చర్చించారు. బ్యాక్లాగ్ పోస్టుల భర్తీలో, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలులో గిరిజనులకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని అనేకమంది వక్తలు రాములు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన గిరిజన శాఖ మంత్రితో కూడా రివ్యూ చేయించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు, డీజీఎం గోళ్ళ రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ సాయి పవన్, కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ కాక నరసింహ, జనరల్ సెక్రటరీ సీతారాం నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ నాగేశ్వరరావు, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వాంకుడోత్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య- సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్ లో 1 కోటి 50 లక్షల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధులతో నూతనంగా నిర్మించిన రోడ్డు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సుల్తానాబాద్ లో మిని ట్యాంక్ బ్యాండ్ , ఐలాండ్ , బస్టాండు తో పాటు మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు సుల్తానాబాద్ అభివృద్ధిని విస్మరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమేష్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, డీ. రాజయ్య, గరిగే శ్రీనివాస్, గాదాసు రవి, కుమార్ కిషోర్, దామోదర్ రావు, వేగోలం అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. మానకొండూరు మండల వ్యాప్తంగా 71 మందికి 71 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు. కళ్యాణ లక్ష్మి అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు సంవత్సరాలు గడిచినా కూడా గత ప్రభుత్వంలో నిధులు మంజూరు కాలేదని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు నుంచి మూడు నెలల్లోనే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, నాయకులు, చాలిగంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

**సూర్య గంభీరావుపేట**



వ్యక్తి అదృశ్యంపై శనివారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనట్లు ఎస్ఐ పి. అనిల్ కుమార్ తెలిపారు. గంభీరావుపేట మండలం సముద్రా లింగాపూర్ గ్రామానికి చెందిన చెలువేరి ప్రశాంత్ (29) ఉపాధి నిమిత్తం హైదరాబాదులో నివసిస్తున్నాడు. అప్పుడప్పుడు తన సొంత గ్రామానికి వచ్చి వెళ్తుండేవాడు. 15 రోజుల క్రితం ప్రశాంత్ హైదరాబాదు నుండి వచ్చి రెండు రోజులు సముద్రాలింగాపూర్ లో ఉండి మళ్లీ తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోయాడు. అప్పటినుండి తన కొడుకు ప్రశాంత్ ఫోన్ కలవడం లేదని, అతని స్నేహితులను అడిగిన ఆచూకీ లభించడం లేదని, తన తండ్రి చెలువేరి బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్టీసీ డిపోలో బతుకమ్మ సంబరాలు

**కోరుట్ల టౌన్.**



కోరుట్ల ఆర్టీసీ బస్టాండ్ లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఆటపాటలు, నృత్యాలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళ ఉద్యోగులు మాట్లాడుతూ మేము ఉద్యోగస్తులుగా బాధ్యతలను నిర్వహిస్తూ మన పండుగలను సాంప్ర దాయాలను ప్రతిబింబించే విధంగా ఆటపాటలతో బతకమ్మ సంబరాలను కోరుట్ల ఆర్టీసీ బస్టాండ్ లో మహిళా ప్రయాణికులతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బతుకమ్మ పండగ ఎంతో ప్రాముఖ్యమైనదని ఈ పండగను మేము ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామని ప్రతి ఒక్కరికి ఆ అమ్మవారి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మహిళలందరు కలిసి పసుపు కుంకు మలతో అమ్మవారికి పూజలు చేసి ఘనంగా వేడుకలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ, ఉద్యోగులు, అధిక సంఖ్యలో ప్రయాణికులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని చిత్రలేఖన పోటీలు

**సూర్య-గోదావరిఖని:**



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు పక్షంరోజుల పాటు నుండి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం పట్టణంలోని కాకతీయ జూనియర్ కాలేజీలో చిత్రలేఖన పోటీలు జరిగాయి. లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కందుల సం ధ్యారాణి మాట్లాడుతూ నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రజాసేవ పట్ల యువ తలో ఆసక్తి పెంపొందించడమే ఈ సేవా పక్వాడ్ కార్యక్రమ ఉద్దేశమని వివరించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు కీలకమని అన్నారు. బిజెపి తరపున పలు సేవా కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సేవా పక్వాడ్ కార్యక్రమం ఇంచార్జ్ కొండపర్తి సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేశ్, మచ్చ విశ్వాస్, మండల జనరల్ సెక్రటరీ జక్కన బాలు, మాదరబోయిన రాకేష్, మెరుగు శ్రీనివాస్, పవన్, అందె రాజకుమార్ చారి, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మండల స్థానిక సంస్థల రిజర్వేషన్ల వివరాలు

**సూర్య, హుజురాబాద్.**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించిన రిజర్వేషన్లను శనివారం అధికారులు అధికారికంగా ప్రకటించారు. హుజురాబాద్ మండల జెడ్పిటిసి స్థానం జనరల్ మహిళ కు కేటాయించగా, హుజురాబాద్ ఎంపీపీ స్థానం జనరల్ కు కేటాయించారు. హుజురాబాద్ మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాల్లో తుమ్మనపల్లి ఎస్సీ జనరల్, చెల్పూర్ 1 ఎస్సీ మహిళ, చెల్పూర్ 2 బీసీ మహిళ, జూపాక ఎస్సీ జనరల్, కందుగుల బీసీ జనరల్, సింగపూర్ బీసీ జనరల్, పెద్ద పాపయ్యపల్లి బిసి మహిళ, శాలపల్లిబి ఇందిరానగర్ బిసి జనరల్, కాట్రపల్లి జనరల్, రాంపూర్ జనరల్ మహిళ, పోతిరెడ్డి పేట జనరల్ మహిళ, సిరసపల్లి జనరల్ కు కేటాయించారు.

**హుజురాబాద్ సర్పంచ్ ల రిజర్వేషన్లు**

హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలు ఉండగా వాటి రిజర్వేషన్లను అధికారులు శనివారం ప్రకటించారు. అంబేద్కర్ నగర్ గ్రామ%శీ% ఎస్సీ మహిళ, బత్తులపల్లి గ్రామం బీసీ జనరల్, చేల్పూర్ గ్రామం ఎస్సీ మహిళ, చిన్న పాపాయిపల్లి గ్రామం బీసీ జనరల్, ధర్మరాజు పల్లి గ్రామం బీసీ జనరల్, జూపాక గ్రామం బీసీ మహిళ, కందుగుల గ్రామం బీసీ మహిళ, కనుకుల గిద్దె గ్రామం ఎస్సీ జనరల్, కాట్రపల్లి గ్రామం జనరల్, మాందాడి పల్లి గ్రామం జనరల్ మహిళ, పెద్ద పాపయ్య పల్లి గ్రామం బీసీ జనరల్, పోతిరెడ్డి పేట గ్రామం బీసీ మహిళ, రాజపల్లి గ్రామం జనరల్, రాంపూర్ గ్రామం జనరల్ మహిళ, రంగాపూర్ గ్రామం జనరల్ మహిళ, శాలపల్లి బిఇందిరానగర్ గ్రామం బీసీ జనరల్, సింగపూర్ గ్రామం ఎస్సీ జనరల్, సిరిసపల్లి గ్రామం జనరల్, తుమ్మన పల్లి గ్రామం జనరల్ మహిళ, వెంకట్రావుపల్లి గ్రామం జనరల్ కు కేటాయించారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు నిర్వహించిన

**- పద్మశాలి అధ్యక్షులు విద్యా రవికుమార్.నేత (న్యాయవాది) - పద్మ పండరి నేత**

**సూర్య ఎల్లారెడ్డి**

కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి మండల, పట్టణ అధ్యక్షులు విద్య రవికుమార్ , పద్మ పండరి (ప్రముఖ న్యాయవాది) కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మాట్లాడారు, వారు మాట్లాడుతూ క్విట్ ఇండియా పోరాటం, గైరీ ముల్కీ ఆందోళనలో, తెలంగాణ తొలి దశ, పోరాటం లోనూ, అలాగే మలిదశ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధులు, కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, మాజీ మంత్రి వర్యులు కీర్తిశేషులు కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలను



ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి మండల పట్టణ అధ్యక్షులు విద్య రవికుమార్ నేత , పద్మ పండరి నేత ఆధ్వర్యంలో పట్టణ పద్మశాలి సంఘ భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు .. ఇట్టి కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు విద్య రవికుమార్ నేత, ఎల్లారెడ్డి మండల పద్మశాలి అధ్యక్షులు పద్మ పండరి నేత, మండల ప్రధాన కార్యదర్శి షేర్ల ప్రభు లింగం నేత, ఎల్లారెడ్డి డివిజన్ పద్మశాలి అధ్యక్షులు దేవసాని పోశెట్టి నేత, జిల్లా పద్మశాలి కార్యవర్గ సభ్యులు నేత, ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం నేత, పద్మ బాలకిషన్ నేత, గుజ్జరి లక్ష్మీనారాయణ నేత, కోశాధికారి గూడ రామ కృష్ణ నేత, ఉపాధ్యక్షులు తమ్మల శ్యాంసుందర్ నేత, మూడ దుర్గయ్య నేత, కార్యదర్శులు తాటి చెట్టు శ్రీనివాస్ నేత, మరియు చెన్న శ్రీనివాస్ నేత, మలిపెద్ది లింగమూర్తి నేత, శిలివారి రాజ శేఖర్ నేత, ఎల్లారెడ్డి మండల కార్యవర్గ నేతలు గంజి లక్ష్మీనారాయణ నేత కొంక ఆంజనేయులు నేత, కాశీరాం నేత పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిజిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం దేవాయి పల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులతో దుర్గామాతకు పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మంగా ఉన్న ప్రతి వారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆశావాహుల "ఆశలపై"... నీళ్లు చల్లిన పిటిషన్!

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రస్తుతం అందరి నోట స్థానిక సంస్థల ఎన్నికల గూర్చి చర్చ జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమంటూ ఎన్నికల అధికారులతో మీటింగ్లు పెడుతూ అధికారులను అప్రమత్తం చేస్తూ 42 శాతం రిజర్వే షన్ తో ఎన్నికలు జరిపిస్తామని హడావుడి చేస్తున్న తరుణంలో ఆశావాహు ల్లో జీవం పోసినట్టు అయింది కానీ ఎట్టకేలకు శనివారం రోజున హైకో ర్టులో 42 శాతం రిజర్వేషన్ పై పిటిషన్ వేయడంతో ఆశా ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది, దీంతో నాయకులు తల పట్టుకుంటున్నారు.

## గొప్ప త్యాగశీలి కొండ లక్ష్మణ్ బాపూజీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో శనివారం రోజున తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి గొప్ప త్యాగశీలి అని తెలంగాణ లోజడని అసోసియేషన్ సభ్యులు కొనియాడారు , కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ తరం వారికి మార్గదర్శకమని తెలంగాణలో అన్ని వర్గాలు ఆయన జయంతిని ఈ రోజున జరుపుకుంటారని ,ఈ సందర్భంగా అధ్యక్షులు దేవేందర్ జనరల్ సెక్రెటరీ సాయి రెడ్డి మౌనిక రెడ్డి శశికిరణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మండలం లో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు..!

**- చెరువు, కుంటల వద్ద మున్సిపల్ సిబ్బందిని నియమించిన**

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ లోని ఆయా వార్డులలో నందు గౌడ్స్ కాలనీ , సోమార్ పెట్ రోడ్డు వద్ద, స్థానిక హనుమాన్ ఆలయం వద్ద, కళ్యాణి బేస్, సాతల్లి బేస్, రాజేందర్ రోడ్, గాంధీనగర్ తోపాటు చుట్టుపక్కల గ్రామాలలో తదితర ప్రాంతాల్లో మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మను తీరొక్క పూలతో అలంకరించి వైభవంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం మహిళలందరూ కలిసి ఆయా కుంటలలో చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసారు స్థానిక మున్సిపల్ కమిషనర్ మహేష్ ఆధ్వర్యంలో ఆయా వార్డులో మార్కింగ్ వేసిన స్థలాలలో మహిళలు బతుకమ్మలను పెట్టి ఆటలు ఆడారు మున్సిపల్ సిబ్బంది ఆయా కుంటల వద్ద వెళ్లకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు

## నూతన డిజిపిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్( డిజిపి ) గా నియమితులైన బి. శివధర్ రెడ్డి ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శనివారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కారు ఢీకొని స్కూటరిస్ట్ మృతి

**- మృతి చెందిన కామారెడ్డి వాసి సూర్యారావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గుర్తు తెలియని కారు డి కొని కామారెడ్డి వాసి సూర్యారావు మృతి చెందారు. 44 జాతీయ రహదారి కుప్రియల్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సూర్యారావు ను కారు ఢీకొనడం తో సూర్యారావు అక్కడికక్కడే మృతి చెందారు. సదాశివనగర్ మండలం కుప్రియాల్ వద్ద కారు ఢీకొని స్కూటీ పై వెళ్తున్న రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ మూతినేని సూర్యారావు శనివారం మృతి చెందాడు. శనివారం కామారెడ్డి లోని తన నివాసం నుండి హెూండా యాక్టివా పై బయలుదేరి కుప్రియల్ ఉడిపి హెూటల్ వైపు వెళుతుండగా కారు డి కోంది. వెనుక నుండి వస్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది.

## విద్యార్థులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏటిసి కేంద్రాల ఏర్పాటు

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఏటిసి కేంద్రాలను ఏర్పాటు చేసిందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారంజగిత్యాల రూరల్ మండల నర్సింగపూర్ శివారులో నిర్మించిన అధునాతన సాంకేతిక కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించాగా ప్రారంభ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తదితరులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో యువతకు గొప్పగా ఉపాధి కల్పనలో విజయం సాధించాలని ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఐటిఐ కాలేజీ లో సాంకేతిక పరిజ్ఞానం అందించే విధంగా అధునాతన సాంకేతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి సుమారు 33 కోట్లు కేటాయించారని అన్నారు. ప్రస్తుతం 5 కోట్లు ఖర్చుతో ప్రారంభించటం జరిగిందని, 175 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.




## చేనేత కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**- ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**సూర్య- సుల్తానాబాద్**



చేనేత కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా అని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని చేనేత సహకార సంఘంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుల్తానాబాద్ నుండి చేనేత సహకార సంఘం, పద్మశాలి సంఘం ప్రతినిధి బృందాన్ని సీఎం, మంత్రి తుమ్మల వద్దకు తీసుకువెళ్లి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గుండా మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మినుపాల ప్రకాశరావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అధ్యక్షుడు చీకట్ల మలయ్య, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు మేరుగు యాదగిరి, బిరుదు కృష్ణ, ఏజిపి దూడం ఆంజనేయులు, గురు స్వామి మిట్టపల్లి మురళి, గోలి శ్రీనివాస్, సామల హరికృష్ణ, సామల రాజేంద్రప్రసాద్, పన్నాల రాములు, మేరుగు వెంకటేశం, అమిరిశెట్టి రాజలింగం, ఆడెపు సదానందం, ఎలిగేటి రమేష్, గోలి శ్రీనివాస్, కామని వెంకటరమణ, పల్లా సురేష్, మేడి శ్రీనివాస్, విష్ణు, వసీం, గాదాసు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ రెండు గురువారం విజయదశమి.

**- భక్తిశ్రద్ధలతో దుర్గామాత పూజలు.**

**- రాష్ట్ర అర్చక దూపదీప నైవేద్య సంఘం కార్యవర్గ సభ్యులు నిట్టూరి అంబరీష్ శర్మ.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అక్టోబర్ రెండు గురువారం న విజయదశమి దసరా వేడుకలు నిర్వహించుకోవాలని అర్చక ధూప దీప నైవేద్య సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టూరి అంబరీష్ శర్మ తెలిపారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో దుర్గ మాత శరన్నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు.దుర్గా దేవత మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి మూడవరోజు శ్రీ అన్నపూర్ణ దేవి నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవి అయిదవరోజు శ్రీ మహాలక్ష్మీదేవి ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిందని, ఏడవ రోజు శ్రీ మహాషిండే దేవి ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి తొమ్మిదవ రోజు శ్రీ దుర్గాదేవి పదవరోజు శ్రీ మహిషాసుర మర్దినిగా, 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని అర్చక పూజారులు, ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టూరి అంబరీష్ శర్మ తెలిపారు.
ఎంగిలి పూల బతుకమ్మ అమావాస్య రోజున ప్రారంభమైన ఉత్సవాలు 9వ రోజు సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని, అనాదిగా వస్తున్న ఆచారమని ఆయన తెలిపారు. సోమవారం రోజున మధ్యాహ్నం నుండి పూర్తిగా అష్టమ తిథి ఉంది కావున సోమవారం సద్దుల బతుకమ్మ జరుపుకోవడం జరుగుతుందన్నారు. అక్టోబర్ రెండున గురువారం విజయదశమి వేడుకలు, శమీ పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ఎందుకనగా దశమి మరియు శ్రవణ నక్షత్రము ఉంది కావున గురువారము జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.ఈనెల 29 సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని, మంగళ వారము, బుధవారం ఏడ ఉంటుందని గురువారం అక్టోబర్ 2న విజయదశమి దసరా వేడుకలు జరుపుకోవాలన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని నిట్టూరి అంబరీష్ శర్మ చెప్పారు. దుర్గామాతకు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మహిళలు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

